ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 14-9-2025 పేజీలు : 12



## రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు చిరస్మరణీయుడు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్ధంతి (14-09-2025) సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ-సంస్కరణలకు నాంది పలికారన్నారు. బూర్గుల గారి రాజకీయం, న్యాయ వ్యవస్థలపై అవగాహన, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో విశిష్టమైన సేవలందించారని ఆయనను గుర్తుచేసుకున్నారు.

## తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు వదులుకునేది లేదు

### అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడా వదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు

5 పేజీలో...

## ఫోటోగ్రఫీ మనసులోని భావాలకు అద్దం

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

-జగద్గిరిగుట్టలో ఏఆర్ క్యాప్చర్స్ స్టూడియో ప్రారంభం



6 పేజీలో...

## తిరుమల తిరుపతి దేవస్థానం దర్శించుకున్న పోచారం.



తిరుపతి తిరుమల దేవస్థానానికి ఒక్క లక్ష 11000 ఒక వంద 11 రూపాయలు విరాళం....

3 పేజీలో...



## కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయండి

12 పేజీలో...

## సోమసిల్లి క్యూ లైన్‌లో పడిపోయిన రైతు

### -యూరియా కష్టాలు తీరేది ఎప్పుడు?

జనగామ ప్రతినిధి, (విజన్ ఆంధ్ర):జనగామ జిల్లా లింగాల గణపురం మండలం వనపర్తి సహకార సంఘంలో ఓ రైతు ఉదయం నుండి యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి సోమ్మసిల్లి పడిపోయిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇదే మండలంలోని వడిచర్ల గ్రామానికి చెందిన గండి దేవయ్య అనే రైతు వనపర్తి గ్రామంలోని సహకార సంఘంలో యూరియా పంపిణీ చేస్తున్నారనే సమాచారం మేరకు ఉదయం నుండి కూపన్ల కోసం ఎదురుచూస్తూ క్యూ లైన్ లో నిలబడ్డాడు. తిండి, నీరు



లేకపోవడంతో సదరు రైతు ఒక్కసారిగా చీకటి పడిన సమయంలో కింద పడిపోవడంతో తోటి రైతులు ఆందోళన వ్యక్తం చేసి అతన్ని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న తోటి రైతులు పరుగులు పెట్టి తాగునీటిని తీసుకువచ్చిఅతనికి తాగించారు. ఆ తర్వాత హుటాహుటిన ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అదృష్టం కొద్దీ కొద్దిసేపటికి అతను స్పృహలోకి వచ్చాడు. అదృష్టం కొద్దీ అతనికి ఏ ప్రమాదం జరగలేదు. ఈ ఘటనతో అక్కడే ఉన్న రైతులు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు. ఇదిలా ఉంటే గత నెల రోజులుగా రైతులు యూరియా కోసం నిత్యం క్యూ లైన్ లో నిలబడడంతో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి ఇప్పుడు ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా చోటుచేసుకుంది. ప్రభుత్వం రైతులకు తగిన మోతాదులో యూరియాను అందించి యూరియా కష్టాలు తీర్చాలని రైతులు కోరుతున్నారు.

## పంచాయతీ ఉద్యోగి ఆత్మహత్య



7 పేజీలో...

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు

2 పేజీలో...

## తుంగతుర్తి రోడ్డు గుంతలతో ప్రజలు ఇబ్బందులు

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ ఆవేదన**



10 పేజీలో...

## లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ ఆధ్వర్యంలో

# మెగా హెల్త్ క్యాంప్ – టీచర్స్ డే వేడుకలు




కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 13: హైదరాబాద్ మూసాపేట్ లో చిత్తరమ్మా టెంపుల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది లబ్ధిదారులు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు ద్వారా లాభం పొందారు. ప్రముఖ వైద్యులు, నిపుణులు సమాజానికి అవసరమైన వైద్య సలహాలు అందించారు.

అదే సందర్భంలో, టీచర్స్ డే ను పురస్కరించుకుని సమాజానికి మార్గదర్శకులైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. విద్యారంగానికి విశేష సేవలందించిన గురువులను లయన్స్ క్లబ్ నాయకులు సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లయన్స్‌క్లబ్ జిల్లా 320 హెచ్ గవర్నర్ గంపా నాగేశ్వర్ రావు , ఐపిడిజి లయన్ మనోహర్ రెడ్డి, జిల్లా జీఎస్టీ కల్లూరి శ్రీనివాస్ , రీజియన్ చైర్పర్సన్ టిటి రెడ్డి , జీడీసీ, ఏం.ఎస్ ప్రకాష్ , లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ అధ్యక్షులు చంద్రమోహన్ నరేసేపల్లి , కార్యదర్శి సుమన్ వేల్పుల, కోశాధికారి విజేందర్ రెడ్డి, క్లబ్ జీఎస్టీ కాసం శ్రీనివాస్ గారు, ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీధర్ చందన్, ప్రాజెక్ట్ కో చైర్మన్ అయిత రమేష్, ఇతర లయన్స్ క్లబ్ నాయకులు, కార్పొరేటర్స్ శిరీష బాబురావు , కోడిచర్ల మహేందర్ , ఇతర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై విజయవంతం చేశారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ అధ్యక్షుడు చంద్రమోహన్ మాట్లాడుతూ "సమాజ సేవే మా ప్రధాన లక్ష్యం. ఆరోగ్యం, విద్య రెండు కూడా సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేస్తాము" అన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని రాజకీయ నాయకులకు, లయన్స్ సభ్యులకు, నీలిమ రినోవా హాస్పిటల్ వైద్యులకు, ఏం.ఎస్ రెడ్డి కంటి ఆసుపత్రి బృందం కు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందం కు, వాలంటీర్లకు, పాల్గొన్న ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ పుట్టినరోజు వేడుకలు

కల్లూరు,సెప్టెంబర్13(విజన్ ఆంధ్ర ): పేరువంచ మాజీ ఎంపీటీసీ, కల్లూరు మండల మాజీ వైస్ ఎంపీపీ కొండపల్లి ఇందిర పుట్టినరోజు వేడుకలు వారి నివాసం నందు కుమారులు మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాసరావు, కొండపల్లి రాధా కృష్ణ ల తో పాటుగా అనుచరుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో వనమా కోటేశ్వరరావు,వెంగల సురేష్, ఉబ్బన సుధాకర్, తాళ్ళూరి సుమన్,గాదె కిరణ్,గుండపనేని నరేష్,ఇనపాల శివ, కొనకళ్ళ రామకృష్ణ,శ్రీను,వెంకన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లను మరమత్తులు చేయాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నెంబర్ 13 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల పక్కనమట్టి కొట్టుకుపోయి రోడ్‌కి అటుఇటు కొయ్యలుగా ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నాయని అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కన్నపేట మండలంలోని గిరిజన తండాలలో వేసిన బీటీ రోడ్లను పట్టించుకునే నాథుడే లేదన్నారు. కాంట్రాక్టర్ గతంలో కొట్టిన వర్షానికి రోడ్డు పక్కన వేసిన మట్టి కొట్టుకుపోవడం జరిగిందని నిన్నటి వర్షానికి రోడ్డు కూడా తెగిందని మంజ నాయక్ తండా నుండి జనగాం హైవేకు కలిపిన రోడ్డు పరిస్థితి అలాగే మైసమ్మ వాగు నుండి కుందనివానిపల్లి కి కలిపిన రోడ్డు పరిస్థితి కూడా మట్టి దారుణంగా కొట్టుకుపోవడం జరిగిందన్నారు. గండిపల్లె తండాలలో వేసిన రోడ్డు పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. ఆట్టి రోడ్లపై అధికారులు స్పందించి వెంటనే మరమత్తులు చేయాలని మట్టి పోయించాలాన్నారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంట్రాక్టర్‌ని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసంబ్లీ కొ కన్వీనర్ జనగామ వేణుగోపాల రావు మండల ప్రధాన కార్యదర్శి మడక రవికుమార్, మాజీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సునావత్ మోహన్ నాయక్ మరియు భీముడు, కిషన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే.....



### సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి....

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ (ప్రతినిధి,సెప్టెంబర్13విజన్ ఆంధ్ర)బీ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ రైతంగా సాయుధ పోరాట నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి వార్షికోత్సవ సభ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల కండగా నిలబడ్డారని అన్నారు.పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాగిరి రద్దు చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న పాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మెయిద్దీన్,సోయబుల్లా ఖాన్,షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు.ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు.ఈ చరిత్రను చరపాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టేనని అన్నారు.ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శులు ద్రైద శ్రీను,దుబ్బారాం చంద్రయ్య,కందుకూరు కోటేష్,జటావత్ రవి నాయక్,మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్,కారంపూడి ధనమ్మ,కోరే రమేష్,మల్లికంటి చంద్రశేఖర్,రేవెల్లి వెంకటేశ్వర్లు,వెంపటి మహేష్,కొండేటి సామంతు,వర్షిత్,పొదిల వెంకన్న,ఎస్కే జానీ,దొరవల్లి మల్లయ్య,దుబ్బ కొండల్,అనిల్,రంగా,కమల,మంగ,శాంతి తదితరులు పాల్గొన్నారు

## సేవా పక్షా రక్తదాన కార్యక్రమాలు విజయవంతం చేద్దాం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 13 : ఈనెల 17న భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు శనివారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ సేవా పక్ష కార్యశాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ నెల 17 న రక్తదాన శిబిరం, 18 వ తేదిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం, 19వ తేదీన విద్యార్థులకు చిత్రలేఖనం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బత్తుల శంకర్ బాబు తెలిపారు.ప్రధాని 75వ జన్మదినం సందర్భంగా 75 యూనిట్ల రక్తం సేకరించే విధంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నమని, ప్రతి ఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించేందుకు తోడ్పడాలని కోరారు. హుస్నాబాద్ పట్టణ శక్తి కేంద్ర ప్రభారీలుగా తోట స్వరూప, గుత్తికొండ విద్యాసాగర్, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, శక్తి కేంద్ర ప్రముఖ్ లుగా వేల్పుల నాగార్జున్, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, నారోజు నరేష్, నియమించినట్లు తెలిపారు. శక్తి కేంద్ర ప్రముఖ్ ఆధ్వర్యంలో నూతన బూత్ కమిటీలను వేస్తామని, ప్రతి బూత్ కమిటీలో 12 మంది సభ్యులతో కూడిన కమిటీ ఉంటుందని తెలిపారు. సేవా పక్షా కార్యక్రమాలకు బీజేపీ నాయకులను ఇంచార్జీలుగా నియమించారు. సేవా పక్ష కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్,కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, నాయకులు కాంసాని లక్ష్మణ్, బొనగిరి రాజేష్, దాసరి లక్ష్మీనారాయణ, మల్లెత్తుల మహేష్, దొంతరబోయిన సంతోష్, పూదరి హరీష్, పోతరవేని హరీష్, ఆదర్శ్, మహిళా నాయకురాలు రేణుకా, శివాణి, లక్ష్మి, అరుణా, కావ్య, సంధ్య, రమ్య నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**నేలకొండపల్లి మండలయూనిట్ అధ్యక్షకార్యదర్శులుగా రంగారావు.వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక**




నేలకొండపల్లి సెప్టెంబర్ 13 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లిలో సింగారెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం మండల శాఖ పెన్షనర్స్ సమావేశం ఈస్వరప్రగడ రంగారావు అధ్యక్షతన జరిగినది. సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేలకొండపల్లి మండల యూనిట్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎర్ర ప్రగడ రంగారావును. పిన్నబోయిన వెంకటేశ్వరరావు. సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వపరంగా రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన రాయితీలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. సంఘ సభ్యులకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని లను మండల యూనిట్ కు అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక చేసిన సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు ఎంపిక జరిగిన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. అధ్యక్ష కార్యదర్శులతో పాటు మరో 9మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం దర్శించుకున్న పోచారం.

### తిరుపతి తిరుమల దేవస్థానానికి ఒక్క లక్ష 11000 ఒక వంద 11 రూపాయలు విరాళం....

బాన్సువాడ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర). తిరుమల తిరుపతి దేవస్థానాన్ని శనివారం దర్శించుకుని ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, పోచారం శంభురెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బోధన్ పట్టణం ఆచన్‌పల్లి వాస్తవ్యులు కామేపల్లి ప్రశాంత్, ప్రవళిక లు తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి 1,11,111/- రూపాయల విరాళం ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాసరెడ్డి కి అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, బీర్కూర్ మండల ప్రజాప్రతి నిధులు, నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట ప్రజల దహార్తి తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



గంభీరావుపేట సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో సీతారాం బజార్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో శనివారం మంచినీటి బోరు వేయడం జరిగింది,
ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు గత కొన్ని రోజుల నుండి ఇక్కడి ప్రాంత వాసులకు నీటి ఎద్దడి ఉండడంతో వారి దాహార్తి తీర్చేందుకు హమీద్ విషయం తెలుసుకొని వెనువెంటనే సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకె మహేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ సందీప్ ఝ గారి దృష్టికి తీసుకపోగా వెంటనే ప్రభుత్వ నిధుల ద్వారా బోరు మోటారు మంజూరు చేసి ఈ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చిన పార్టీ నాయకులకు పెద్దలకు ఆది శ్రీనివాస్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,
కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులుగా పాలకులు సేవకులుగా పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షమని ప్రజలు గ్రహించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఎడబోయిన ప్రభాకర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ లక్కం నాంపల్లి పెద్దవేని మల్లయ్య యాదవ్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ , యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ ప్రసాద్ చందూ గౌడ్ కృష్ణమూర్తి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవం ఘనంగా జరుపాలి



పాలకుర్తి, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): ఈనెల17న తెలంగాణ విమోచన దినోత్సవంను విజయవంతంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శనివారం పాలకుర్తి పట్టణంలో కళ్యాణమండపంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవంను ఘనంగా నిర్వహించాలని అన్నారు. గాంఙీ జయంతిని, విమోచన దినం, నరేంద్రమోడీ జన్మదినం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా నాయకుడు కడుదుల నిరంజన్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్ , పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, నాయకులు కాసోజు సమ్మయ్య చారి, మచ్చ సునిల్, బోనగిరి శ్రీనివాస్, వేమునూరి శ్రీనివాస్, కేరళ కర్నాకర్, చిక్కుడు అశోక్, ఉపేందర్ చారీ, కాగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలి - ఆదివాసీ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావ్

గాదిగూడ,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర )నార్నూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో రెండు రోజుల క్రితం విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టడం పాఠశాల ఎస్ఓ, డీఈవో,ప్రత్యేక్య అధికారి నిర్లక్ష్యం వల్లనే అని వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావ్ డిమాండ్ చేశారు. శనివారం ఉట్నూర్‌లోని ఆదివాసీ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నీతి అయోగ్ కింద జాతీయస్థాయిలో అవార్డు పొందిన నార్నూర్ ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గు చేటుగా ఉ దన్నారు.వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని వెంటనే సేస్పెండ్ చేయాలని కోరారు.లేని ఏడాలో ఐటీడీఏ కలెక్టర్ కార్యాలయలను ముట్టడిస్తామని హెచ్చరించారు.అయన వెంట ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్, విద్యార్థి సంఘం నాయకులు, ఉ న్నారు.

# సృష్టి కంటే చరిత్ర గొప్పది – ప్రముఖ సిద్ధాంతి



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) సెప్టెంబర్ 13:- సృష్టి కంటే చరిత్ర గొప్పదని ప్రముఖ సిద్ధాంతి జగిత్యాల సూర్య దేవాలయ ప్రధాన అర్చకులు ఆచార్య చిలుక ముక్కు రాజు కౌండిన్య అన్నారు.శనివారణ రోజు బాల్కొండ లోని నెహ్రూ నగర్ రచయిత స్వగృహంలో "అల్లకొండ ఊరు ఉద్భవం – ఐదు ఆలయాలకు ప్రసిద్ధి"పుస్తకావిష్కరణ చేస్తూ అన్నారు. " సృష్టిలో ఒక కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయని – అలాగే గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశం లోని చుక్కలు రాలుతాయని " అలాగే సృష్టి లో కవులు రచయితలు ఉన్నంతకాలం కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచి పోతాయని అన్నారు.1059 లో అల్లయ్య కొండయ్య మల్ల యోధుల ద్వారా నిర్మిత మైన అల్లకొండ స్వామ్రా జ్యన్ని కాకతీయ గణపతి దేవుల హయాంలో ఖిల్లా రూపంగా నిర్మిత మైందని దేశ స్వాతంత్ర్యనికి పూర్వము రాజుల పాలనలో ఖిల్లా,దుర్గాలు, కోటలు దంగు చున్నాముతో నిర్మిత మై నేడు శిథిలా వస్థలో ఉన్నాయని, మరి కొన్ని సంవత్సరాల్లో ఆనవాళ్లు లేకుండా కూలి పోయి ప్రమాదం ఉందని శుక్రవారం రోజున "అల్ల కొండ ఊరు ఉద్భవ%శీ% – ఐదు ఆలయాలకు ప్రసిద్ది " పుస్తకాన్ని ఆవిష్కరణ చేస్తూ అన్నారు.దేశంలో పురాతన కట్టడాలు బావి తరాలకు గుర్తుండి పోయే విదంగా కాపాడు కోవాలని ఇది సామాజిక ఉద్యమంగ చరిత్ర కారుల వల్లనే సాధ్యం అవు తుందని అయన అభిప్రాయ పడ్డారు.నేను నా బాల్యంలో అల్ల కొండ ఖిల్లాను చూశానని మల్లి పుస్తక రూపంలో చూస్తున్నందుకు నాకు గర్వంగా ఉందని ఆ నాటి చరిత్రను కళ్ళకు ఆగుపించే విదంగా పుస్తక రూపంలో తీసుక వచ్చిన పుస్తక రచయిత బి. అర్.నర్సింగ్ రావు ని అభినందిస్తూ అల్లకొండ చరిత్రను చదివి ఇంకో పదిమందికి తెలిసేలా చేస్తానని అయన వివరించారు. పూర్వపు కట్టడాలన్ని "ఏ మతస్థుల సొత్తు కాదు",అన్ని కట్టడాలు భావి తరాలకు గుర్తుండే విధంగా ఉండాలని వారు అభిప్రాయ పడ్డారు.1780- 1836 కాలంలో మద్రాసు సుప్రీంకోర్టు ప్లీడరు ఏనుగుల వీరస్వామి కాశీయాత్ర లో భాగంగా భారత పర్యటన చేస్తూ బాల్కొండ లో 1830 లో జూన్ 26 నుండి 29 వరకు విడిది చేసినట్లు ఆయన వ్రాసుకున్న "కాశీయాత్ర అనుభవాల్లో ఏనుగుల వీరస్వామి వివరించారాని గుర్తి చేసారు.
అలాగే బాల్కొండ పురాతన ఖిల్లా భూములు అంతరించి పోవడానికి ప్రధాన కారణాలు నాలుగు అని 1).ప్రజలు చరిత్ర తెలుసుకోలేక పోవడం. 2).ప్రజల్లో ఐక్య మత్యం లేక పోవడం. 3).పూర్వ సాంకృతి సా%శీ%ప్రదాయాలు వది లేయడం 4).రాష్ట్ర పర్యాటక శాఖ మరియు కేంద్ర ప్రభుత్వాలు పురాతన కట్టడాల పున : నిర్మాణాలు చేయక పోవడమేనని ఈ నాలుగు కారణాల వల్ల ఖిల్లా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వారు అవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మాట్లాడుతు 1059లో ఏర్పడ్డ పూర్వ ఖిల్లా ప్రకృతి సంపదని లూటీ చేశారని,గత పదిహేను సంవత్సరాల క్రితం అధికార పార్టీ ఏం.యెల్.ఏ. మరియు మంత్రులు కనుసైగాల్లో ఖిల్లా, ప్రభుత్వ భూముల్ని భూ కబ్జాదారులు కబ్జాలు చేస్తుంటే గత రెవిన్యూ, అధికారులు ప్రభుత్వ భూముల్ని కపాడకుండ ప్రేక్షక పాత్ర వహించారని దీంతో కోట్లాది రూపాయల భూములకు భూ కబ్జా దారులు ఎక్కడో ఉన్నా పట్టా భూమికి " బై "నెంబర్ వేస్తూ ఖిల్లా,ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయిపోయాయని నర్సింగ్ రావు అవేదన వ్యక్తం చేశారు.ఇలా బాల్కొండ ఖిల్లా కందకాల్ని కబ్జాలు చేస్తున్న భూకబ్జా దారులు అందరూ ఐ.ఎస్.ఐ. తీవ్రవాదుల కంటే ప్రమాదం అని నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు.
రాష్ట్ర ప్రభుత్వ అప్పు తీరుతుంది
బాల్కొండ లో ఖిల్లా, ప్రభుత్వ భూముల్ని కబ్జాలు చేసిన వారి గురించి ఐ.పి.ఏస్ ఉన్నత అధికారి ద్వారా రహస్య విచారణ చేసి కబ్జాలకు గురైన ఖిల్లా మరియు ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రనికి ఉన్నా 600 కోట్ల అప్పు ఒక్క బాల్కొండ నుండే ఆదాయం సమకూర్చుకునే వీలు ఉంటుందని వారూ ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మంజిల్లానుపర్యాటక రంగంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

## రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం

## బౌద్ధ స్తూపాన్ని సందర్శించిపర్యాటక అభివృద్ధి పనులనుపరిశీలన చేసిన జిల్లా కలెక్టరం

నేలకొండపల్లి ఆగస్టు7విజన్ ఆంధ్ర ప్రతినిధి: ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలనిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రూ29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ.15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ చెప్పారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని చెప్పారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తేఎక్కువమందిపర్యాటకులనుఆకర్షించవచ్చన్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ స్వాతంత్ర్య అమరుల చరిత్ర అందరికి తెలియాలి

## - తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

## - నందిగామలో సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమం



నందిగామ:సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ నేత, తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.నందిగామ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విమోచనకు తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలని,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించిందన్నారు.ఈ చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75 వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు.అదేవిధంగా సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సేవా పక్వాడా మండల కన్వీనర్ ప్రభాకరా చారి, కో-కన్వీనర్ విక్రాంత్ గౌడ్,జిల్లా గిరిజన మోర్చా నాయకులు మోహన్ సింగ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు అశోక్ గౌడ్,జిల్లా ఓబీసీ మోర్చా సెక్రటరీ అన్నారం రాజు, మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ అప్పా,చెన్నయ్య,మండల ప్రధాన కార్యదర్శి హేమంత్ నాయక్, నర్సింహా గౌడ్,ఉపాధ్యక్షులు జంగయ్య,సెక్రటరీ శ్రీధర్ గౌడ్, కోశాధికారి రాజశేఖర్,ఉమ్మడి మండలాల బిజెవైఎం మాజీ అధ్యక్షులు అశోక్,బీజేవైఎం నాయకులు అగ్గి ప్రవీణ్ గౌడ్ భానుప్రసాద్,బూత్ కమిటీ అధ్యక్షులు రమేష్,ప్రవీణ్ యాదవ్ వజ్రం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కష్టాలు తీరేది ఎప్పుడు



గంభీరావుపేట సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తొలగడం ఎప్పుడో అర్థం కావడం లేదు అని, రైతులు సరిపడా యూరియా అందిస్తున్నామని అధికారులు తెలుపుతూ ఉంటే ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో యూరియా బస్తాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 4 గంటలకు రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి ఉంటున్నారు. అంత ఇబ్బంది పడ్డ చివరకు ఒకటి రెండు బస్తాలు మాత్రమే నిర్వాహకులు ఇవ్వడంతో నిరాశతో తీసుకెళ్తున్న మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో శనివారం మన గ్రోమోర్ ద్వారా యూరియా పంపిణీ జరుగుతుందని, సమాచారం తెలుసుకొని ఉదయాన్నే పంపిణీ చేస్తున్న గ్రోమోర్ షాప్ వద్దకు చేరుకొని క్యూ లైన్ లో గంటలు తరబడి రైతులు నిరీక్షించారు చివరకు పోలీస్ బందోబస్తు మధ్య బస్తాలు పంపిణీ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య



నేలకొండపల్లి సెప్టెంబర్ 13 విజయం ఆంధ్ర ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కళ్యాణం కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారంనేలకొండపల్లిలో సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో మండల శాఖ పెన్షనర్స్ సమావేశం ఈస్వరప్రగడ రంగారావు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్యాణ కృష్ణయ్య మాట్లాడుతూ హెల్త్ కార్డులు డిఏపిఆర్సి గురించి ప్రస్తుతం జరుగుతున్న విషయాలు వివరిస్తూ ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. సమావేశానంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈశ్వరప్రగాఢ రంగారావు. కార్యదర్శిగా పిన్నబోయిన వెంకటేశ్వరరావుతో మరో 9మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎస్ టి ఓ యలాద్రి తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను గురించి నా వంతు నెరవేరుస్తానని చెప్పారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కృష్ణ.ఎం సుబ్బయ్య. ఎన్నికల అధికారిగా వ్యవహరించగా. వెంకటప్పారావు ప్రమాణ స్వీకారం చేయించినారు. కార్యక్రమంలో సుదర్శన్ రావు. తిరుపతయ్య. నరసయ్య. చంద్రశేఖర రావు. ఇందిరా. చలపతిరావు. తదితరులుపాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీలకు గాజులరామారం విద్యార్థులు ఎంపిక

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు సొంటి రెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారంలోని బ్లూమ్స్ అకాడమీ విద్యార్థులు మాస్టర్ కృష్ణ మార్గదర్శకత్వంలో శిక్షణ పొంది జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. మొత్తం 16 మంది విద్యార్థులు బెంగళూరులో జరగనున్న నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి విద్యార్థులను అభినందించిన పున్నారెడ్డి, "జాతీయ స్థాయిలో రాణించి, అంతర్జాతీయ స్థాయిలోనూ విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇందుకు కావలసిన సహకారం అందిస్తాను" అని తెలిపారు. ఆయన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.





# కల్లూరు మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

కల్లూరు,సెప్టెంబర్13(విజన్ ఆంధ్ర): పట్టణం లో గల రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.

కల్లూరు పట్టణం,మండల పరిధిలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ 90 చెక్కులు గాను 28,82,500 లక్షల రూపాయలు, కళ్యాణ్ లక్ష్మీ 22 చెక్కులు గాను లబ్ధిదారులకు 22,02,552/- రూపాయలు విలువ గల చెక్కులను నేడు ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించడం జరిగింది.చెక్కులు పంపిణీ తదనంతరం తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు కార్యకర్తలకు వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ప్రభుత్వ అధికారులు,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు,కల్లూరు పట్టణం,మండల మరియు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ బాబును కలిసిన చీఫ్ ఇంజనీర్

## భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి

కాగజ్ నగర్ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం రోజు రహదారులు మరియు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్(బిల్డింగ్స్ మరియు సీఆర్ ఐఎఫ్) రాజేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ని కలవడం కలిశారు.

ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌటాల మండలం తలోడి గ్రామం నుండి సలుగుపల్లి మధ్య ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరారు. తద్వారా కౌటాల, చింతలమానేపల్లి బెజ్జూర్ మండలాల ప్రజలకు వాహనదారులకు సౌకర్యం గా ఉంటుంది డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించినట్లు అవుతుందని తెలిపారు.

దీని కొరకు కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (%జ=×ఖీ%) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద ఈ నిధులు మంజూరు



చేయించడానికి కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ని తాను ఒప్పిస్తానని వెంటనే సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే కోరారు. సానుకూలంగా స్పందించి చీఫ్ ఇంజినీర్ తగు ఆదేశాలు త్వరలో అదేశాలు ఇస్తాము అని తెలిపారు.

# కొంపల్లిలో "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ప్రారంభం

కొంపల్లి, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హైందవ నిమంత్రణ్ లో "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇలాంటి ఎగ్జిబిషన్లు కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదికగా నిలుస్తాయి, అని అన్నారు. నూతన ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసే అవకాశం లభిస్తుంది తెలిపారు. యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత



లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్‌లో ఆకర్షణీయమైన ఉత్పత్తులు, వినూత్న ఆలోచనలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.

## తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో

# ఒక చుక్క నీరు వదులుకునేది లేదు

...మొదటి పేజీ తరువాయి...

అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది.

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముఖ్యమంత్రితో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ చైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు.

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు.

గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు.

ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయ పరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు.

కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు.

దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు.

శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు.

కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు.

తెలంగాణ తరఫున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

# రెండు ముఠాలుగా ఏర్పాడి అధికారుల అండదండలతో కోట్లకు పడగలెత్తిన ఇన్సూరెన్స్ మాయగాళ్లు బినామీ పేర్లతో ఆస్తుల కొనుగోలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) మండలంలో ఓ గ్రామంలో మొదలుకొని ఊళ్ళలో జరిగిన, జరుగుతున్న ఇన్సూరెన్స్ కేటుగాళ్ల మాయాజాలం.

తన బంధువు సహకారం తో ఒక లైఫ్ ఇన్సూరెన్స్ లో ఏజెంట్ గా చేరి అంచలంచెలుగా ఎదుగుతూ ఎంక్వయిరీ అధికారులతో పరిచయాలు పెంచుకుంటూ వివిధ కంపెనీల ఏజెంట్లతో పరిచయాలు పెంచుకొని ఇన్సూరెన్స్ చేస్తూ అనారోగ్యంతో చనిపోయిన వారిని మరణ ధ్రువీకరణ పత్రాలు బంధువు అయినా ఒక అధికారితో తనకు అనుకూలమైన తేదీలలో మార్చుకొని అలా ఆధికారి అండదండలతో వివిధ గ్రామాలలో పరిచయాలు పెంచుకొని ఆ రోజుల్లో మాన్యువల్ గా ఇచ్చే విధంగా ఉండడం ద్వారా తనకు అనుకూలంగా తేదీలను మార్చి తీసుకోవడం , ఎంక్వయిరీ ఆఫీసర్లు కూడా తనకు సహకరిస్తే వారికి పర్సంటేజ్ రూపంలో మాట్లాడుకుని వాళ్లకి మందు విందు పొందు ఏర్పాటు చేస్తూ అంచలంచెలుగా ఎదగి నట్లుగా సమాచారం.



తరువాత కొద్ది రోజులకు టీం తయారు చేసుకుని అంత నా ఇష్టం ఎవరు ఏం చేయలేరు అన్నట్లు అధికారులను కూడా తమ ఆధీనంలోకి తీసుకొని గత కొద్దిరోజుల క్రితం పోలీస్ కేసు అయినా కూడా అధికారులను డబ్బు పలుకుబడితోతన ఆధీనంలోకి తెచ్చుకొని ఒక మండలమే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకు విస్త రించినట్లు సమాచారం. తన బంధువు అయినా ఒక అధికారితో మిగతా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిలతో దగ్గర చేసుకుని తనకు అనుకూలంగా వచ్చే విధంగా మరణ ధృవీ కరణ పత్రాలు పొందుతూ హనుమకొండ వరంగల్ లాంటి పట్టణాల్లో అందంగా ఉన్న అందమైన మహిళలను డబ్బులను ఏ రవేసి ఏర్పాటు చేసుకొని తన ఎంక్వయిరీ ఆఫీసర్లకు వారి అంద చందాలను చూపిస్తూ వారికి సహకరించే విధంగా డబ్బులను ఆశ చూపి తనకు అనుకూలంగా మార్చు కొంటున్నట్లు సమాచారం. వారు నివాసం ఉంటున్న జంట గ్రామాల్లోనే చాలా వరకు ఆధార్ కార్డులు మరణ ధ్రువీకరణ పత్రాలు తమకు అనుకూలంగా మార్చిడి చేసి ఇన్సూరెన్స్ చేసి క్లైమ్ పొందినట్లు సమాచారం.తన బంధువు చేసిన ప్రతి గ్రామంలో చనిపోయిన వారి ఆధార్ కార్డులను, మరణ ధ్రువీకరణ పత్రాలు ఎంక్వయిరీ చేయవలసిందిగా అధికారులను ప్రజలుకోరుచున్నారు. వీరు అంతా ఇప్పుడు రెండు ముఠాలుగా విడిపోయి గుట్టు చప్పుడు కాకుండా వరంగల్, హనుమకొండ, ములుగు పట్టణాలలో ఆస్తులను బినామీ పేర్లతో కొనుగోలు చేస్తూ విలాసాంతమైన జీవితాన్ని గడుపుతూ లగ్జరీ కార్లలో తిరుగుతూ జీవితాన్ని గడుపుతున్నట్లు సమాచారం. వీరు లైఫ్ ఇన్సూరెన్స్ లోనే కాకుండా చనిపోయే వ్యక్తుల మీద కార్లు , ట్రాక్టర్లు, టూ వీలర్స్ కొనుగోలు చేసి వాటి మీద ఫైనాన్స్ , ఇన్సూరెన్స్ కూడా చేపిస్తున్నట్లు సమాచారం. అసలు ఏం జరుగుతోంది. వీరిని పట్టించుకోనే నాధుడే లేడ అని జనాలు వాపోతున్నారు.

# సేవ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్





వేములవాడ రూరల్ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సూచనలతో వేములవాడ రూరల్ పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కోనరావుపేట మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ గారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయాలని, సెప్టెంబర్ 18న నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 25న ప్రతి గ్రామ స్థాయిలో మొక్కలు నాటాలని, అక్టోబర్ 2న మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త దేశీయ ఉత్పత్తులైన ఖాదీ వస్త్రాలను వినియోగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, కార్యక్రమ కో కన్వీనర్ మందా రాజేందర్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి తోటా శేఖర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కొండయ్య, పల్లికొండ నారాయణ, గుంటి వంశీ కృష్ణ, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు ఆది జలంధర్, నల్ల వెంకట్ రెడ్డి, పంచరపుల మహేష్, చొప్పరి కరుణాకర్, లింగంపల్లి రాజు, కల్లెడ్ల నరేష్, లక్కం తిరుపతి, మారం రాజేందర్, రొండ్ల మహేష్, ముస్కం సంజీవ్, సింగర వేణి హరీష్, సీనియర్ నాయకులు నేరెళ్ల మహేష్, ఆవునూరు తిరుపతి, చందనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి హైస్కూల్ లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



తానూర్,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) : : మండల కేంద్రంలోని వాగ్దేవి హైస్కూల్లో శనివారం హిందీ దివస్‌ను పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందీ భాషా పండితులను సత్కరించారు, అలాగే, తెలుగు దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా సన్మానించడం విశేషం,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాముఖ్యతను, జాతీయ భాషగా దాని పాత్రను విద్యార్థులకు వివరించారు,ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అవినాష్, సుమలత, ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం లో రాక్షస పాలన....

**కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం**

**మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.**

గోదావరిఖని సెప్టెంబర్-13 (విజన్ ఆంధ్ర) : రామగుండం నియోజకవర్గంలో రాక్షస పాలన కొనసాగుతోందని,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు చట్టాలు తనకు అనుకూలంగా చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మండిపడ్డారు.

ఈ సందర్భంగా శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చందర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి పాల్గొని మాట్లాడుతూ...

21 నెలలుగా రామగుండంలో అరాచక పాలన కొనసాగుతోందని, రోడ్డు వెడల్పు పేరుతో కూల్చివేతలు జరిపి చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు.ప్రజలు ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కూల్చివేతలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.చిన్న వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు.

ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే, మరొకరు వచ్చి కూల్చివేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రజలకు బహిరంగంగా ప్రణాళిక వివరించాలి. పాలేరులతో మాట్లాడించడం ఆపాలి అని ఆయన ఎద్దేవా చేశారు.

అదే విధంగా నేపాల్‌లో ప్రజలు అరాచక పాలనను భరించలేక ప్రధానిని సీటు దింపేశారని, అలాంటి పరిస్థితులు రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు.

రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపీసీ పరిధిలో కూల్చివేతలు చేసిన దుకాణదారులకు కూడా పరిహారం చెల్లించాలని కోరారు.

చిరు వ్యాపారుల కోసం పోరాటం కొనసాగిస్తామని, సోమవారం బంద్‌తో పాటు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కోరుకంటి చందర్ ప్రకటించారు.

ఈ విలేఖరుల సమావేశం లోమాజీ కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, బాదె అంజలి, నాయకులు బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్ గుంపుల లక్ష్మి నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ నీరటి శ్రీనివాస్ తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ ఆర్శనపల్లి శ్రీనివాస్ సింహచలం రత్నకర్ జక్కుల తిరుపతి బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రవన్ ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు యాసర్ల తిమ్మెతి చింటూ కొడి రామకృష్ణ కనకలక్ష్మి బచ్చాల రాములు రామారాజు తదితరులు పాల్గొన్నారు.



## దేవేంద్ర నగర్‌లో మిలాద్‌ఉన్ నబీ వేడుకలు

**: ముఖ్య అతిథిగా సొంటిరెడ్డి పున్నారెడ్డి**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): పవిత్ర మిలాద్‌ఉన్ నబీ వేడుకల సందర్భంగా దేవేంద్ర నగర్ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రేపు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకకు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కమిటీ ప్రకటించింది. కమిటీ అధ్యక్షుడు అఫ్జల్, వైస్‌ప్రెసిడెంట్ ఖాద్రి (మాస్టర్ సాహెబ్), సభ్యులు ఇక్బాల్ అన్సారీ సహా కమిటీ బృందం పున్నారెడ్డి ని ఆహ్వానించి, కార్యక్రమంలో పాల్గొనమని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మిలాద్ ఉన్ నబీ వేడుకలు సామాజిక ఐక్యత, శాంతి, సౌహార్దం కోసం నిర్వహిస్తున్నామనీ, స్థానిక ప్రజలందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రయువజనకాంగ్రెస్ కో ఇన్చార్జిలుగా నియమితులైన వారిని ఘనంగా సన్మానించుచున్న యువజనకాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి జెర్రీ పోతుల అంజని



నేలకొండపల్లి సెప్టెంబర్ 13 విజన్ ఆంధ్ర ప్రతినిధి హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం( గాంధీభవన్ లో )తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో. తెలంగాణ యువజన కాంగ్రెస్ సమావేశం జరిగింది. సమావేశంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను మాట్లాడుతూ తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచేసి స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,శంకర్ నాయక్,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్. రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.ల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో.ఇంచార్జులుగా నియమితులైన భవ్య.కే.ఆర్. రోషి కుశాల్ జైస్వాల్ లను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ సన్మానించారు.

## పంచాయతీ ఉద్యోగి ఆత్మహత్య

తుంగతుర్తి సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర) జీతాలు నాలుగు నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర ఘటన తుంగతుర్తి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సోమిరెడ్డి తన దగ్గర రాసి ఉంచిన సూసైడ్ నోట్‌లో ప్రతి నెల జీతం వస్తే నాకు ఈ స్థితి వచ్చేది కాదని

ఆర్థిక సమస్యలు భరించలేక చనిపోతున్నానని మీ అందరితో కలిసి పనిచేయాలని అనుకున్నా కానీ పరిస్థితులు అనుమతించలేదు అని తన భాధను రాసిన అనంతరం, రైలు కింద పడి జీవితాన్ని ముగించుకున్నాడు. ఈ ఘటనతో కుటుంబంలోనే కాదు, స్థానికంగా కూడా తీవ్ర విషాదం నెలకొంది. సహచరులు, గ్రామస్థులు అతని మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.జీతాలు సమయానికి అందక ఉద్యోగులు ఇల్లు నెట్టుకొస్తూ ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమిరెడ్డి ఆత్మహత్యతో ఈ సమస్య మరింత బహిర్గతమైందని. సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం జోక్యం చేసుకొని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

### ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై అక్టోబర్ మాసంలో అన్ని జిల్లా,

# డివిజన్, మండల కేంద్రాల్లో సభ్యత్వ నమోదు ప్రారంభం

**-ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సభ్యత్వ నమోదుకు,గ్రామాల్లోఈనెల ఆఖరున గ్రామ కమిటీలను పూర్తి చేయాలి**

**-ఉత్తర తెలంగాణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారక సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్**

వేములవాడ టౌన్ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన కులగణన సర్వేలో బీసీలు 56.3 శాతం ఉన్నారని అధికారికంగా తేల్చినందున,బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, ఉపాధి,ఉద్యోగ పరంగా,అలాగే తదితర రంగాల్లో వాటా కల్పించుటకై,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ,ఉద్యమ సాధనకై, బీసీ సంఘాలు గ్రామ స్థాయినుంచి,రాష్ట్ర స్థాయి వరకు పటిష్టవంతంగా ఉండుటకు గాను,ఈ నెల చివరి వరకు గ్రామ స్థాయిలో బీసీ సాధికారిత సంఘం పక్షాన కమిటీలను ఏర్పాటు పూర్తి చేసి,అక్టోబర్ మాసంలో గ్రామ ,మండల, డివిజన్,జిల్లా స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగునని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. మొదటి విడుతలో నియోజకవర్గానికి 1000 చొప్పున,ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 50వేల సభ్యత్వాలను నమోదు చేయించే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని,మొదటి విడుత పూర్తయ్యాక,రెండవ విడతలో 50 వేలు,మూడో విడుతలో మరో 50 వేల సభ్యత్వాలను నమోదు చేయించబడునని నరేందర్ అన్నారు.ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటుగా, రాష్ట్రంలో బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుచుండేనని నరేందర్ అన్నారు. అంతే కాకుండా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు చేసిన హామీలు,42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని,చట్టబద్ధంగా బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏటా 20,000 కోట్ల చొప్పున,5ఎండ్లకు లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని,అన్ని జిల్లా కేంద్రాల్లో జయశంకర్ సార్ పేరుతో బీసీ ఐక్యత బవనాల ఏర్పాటు,బీసీ ఫెడరేషన్లను ఆర్థిక కార్పొరేషన్లుగా మారుస్తామని, కులాల వారిగా ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి సరిపడు నిధుల కేటాయింపు చేస్తామని, మహాత్మా జ్యోతిబాపులే బీసీ విదేశీ విద్యా నిధి పథకం బీసీ కోటాను పెంచుతామని, రాజీవ్ యువవికాసం పథకం అమలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిల నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీలను సాధించుకొనుటకై సభ్యత్వ నమోదు, గ్రామ కమిటీల ఏర్పాటు అనివార్యమని నరేందర్ అన్నారు. అంతే కాకుండా చట్ట సభల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని,కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని కోరుతూ, చేయు బీసీ ఉద్యమ సాధనకై గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు బీసీ సభ్యత్వ నమోదు,బీసీ కమిటీలు పటిష్టవంతంగా ఉండుటకు గాను ఇట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుచుండేనని నరేందర్ అన్నారు.

# పలు రైల్వే సమస్యలపై జీఎంకి వినతిపత్రం

**-కుందనపల్లి ఎల్సీ గేట్ 49 వద్ద ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి.**

**-కన్నాల, పెద్దంపేట గ్రామాల వద్ద ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించాలి.**

**-రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి.**



గోదావరిఖని సెప్టెంబర్-13(విజన్ ఆంధ్ర) రామగుండం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శనివారం రామగుండం స్టేషన్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి జీఎం ని కలిసి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. కుందనపల్లి గ్రామం ఎల్సీ గేట్ 49 వద్ద ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రతిరోజూ 200%-%250 రైళ్ల ఈ మార్గంలో వెళ్తుండటంతో గేట్ తరచూ మూసివేయబడుతుందని, ఫలితంగా ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

అలాగే కన్నాల, పెద్దంపేట గ్రామాల వద్ద కూడా ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. రామగుండం కార్పొరేషన్ 6 లక్షల జనాభాతో పాటు వందకు పైగా గ్రామాలను కలిగి ఉందని, సింగరేణి, ఎన్టీపీసీ,ఆర్ ఎఫ్ సి ఎల్ , కేసరాం సిమెంట్స్ వంటి పరిశ్రమలు ఉండటంతో రైల్వే సౌకర్యాల విస్తరణ అత్యవసరమని సంధ్యారాణి పేర్కొన్నారు.

ప్రజల్లో ఉన్న డిమాండ్ మేరకు నవజీవన్ ఎక్స్‌ప్రెస్ (12656/12655), జైపూర్ ఎక్స్‌ప్రెస్ (12975/12976) రామగుండం స్టేషన్‌లో ఆగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రైళ్లు ఇక్కడ ఆగితే వేలాది ప్రయాణికులకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.

వినతిపత్రంపై జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రేణికుంట నరేందర్, చిలువేరి కుమార్,సింగారం శ్రీకాంత్,ప్రశాంత్,కార్నాకర్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**గురువు విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం**




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ మండల రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (%ఖివీూాహీూ%) ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెరెమొని %-% 2025 ఘనంగా జరిగింది. ఈ వేడుకలు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం జరగగా, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు సామాజిక అంశాలపై నృత్యాలు, నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ %-% "విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కరించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. క్యూ.ఎం.ఆర్.ఎస్.ఎం.ఏ ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, QMRSMA అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గంగానగర్‌లో ఘనంగా గాజుల వేడుకలు

### - మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పు



గోదావరిఖని సెప్టెంబర్-13(విజన్ ఆంధ్ర) :రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ గంగానగర్ ప్రాంతంలో స్థానిక మహిళలు ఎంతో ఆనందంగా గాజుల వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మహిళలతో కలిసి పండుగ వాతావరణంలో భాగస్వామ్యమై, గాజులు తొడగడం ద్వారా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఐక్యత, సాంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు.మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే గంగానగర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు వివరించి, మరింత బలంగా వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మనాలి ఠాకూర్ ని ఘనంగా సన్మానించి, తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## సబ్ యూనిట్ అధికారిగా రవీందర్ బాధ్యతలు



ఇచ్చోడ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి సబ్ యూనిట్ అధికారిగా పవార్ రవీందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిరికొండ, బజార్హత్నూర్, ఇచ్చోడ, సోనాల, బోథ్, నేరడిగొండ మండలాల్లో నిర్వహించే వైద్య శిబిరాలకు ఆయన ఇన్చార్జిగా వ్యవహరిస్తారని జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ కు వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

### భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల

## భద్రతపై ప్రత్యేక దృష్టి

### ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

వేములవాడ ఆర్ సి సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, వివిపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్లు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు , ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడలో ప్రధాని మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలపై కార్యాచరణ సమావేశం

వేములవాడ అర్బన్ సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు మండల పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.

సెప్టెంబర్ 17న జరగనున్న ప్రధాన కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కారంగా చేపడుతున్న కార్యక్రమాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు కార్యాచరణ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అల్లాడి రమేష్ గారు హాజరై గ్రామస్థాయి కార్యకర్తలపై విజయవంతంగా కార్యక్రమాలు నిర్వర్తించాల్సిన బాధ్యత ఉన్నట్లు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శ్రీ లింగంపల్లి శంకర్, చింతపల్లి మోహన్ రావు, జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రగిరి ప్రశాంత్, ఓబిసి



మోర్చా మండల అధ్యక్షులు శ్రీ సంతోష్ యాదవ్, సీనియర్ నాయకులు గుండేకార్ల లక్ష్మణ్, అంజన్న యాదవ్, రేగుల పరుశురాం, సంజీవరెడ్డి, ముదం శ్రీనివాస్, పేరంగాని మల్లేశం, చౌక్కాల మధు, చింతకుంట నరసయ్య, ముడికే రాములు, దామోదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పడిగేల బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారేపల్లి క్రాస్ రోడ్ సైడ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు

కారేపల్లి,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం)లో నూతనంగా సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ఆదివారం ప్రతిపాదనలు రూపొందించారు.గత నెల 28వ తేదీన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ లు స్థానికుల అభ్యర్థన మేరకు గ్రామంలో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు.సైడ్ కాలువల నిర్మాణానికి అయ్యే వ్యయ ప్రతిపాదనలను సంబంధిత అధికారులతో రూపొందించి తనకు పంపించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీపీ,జడ్పిటిసి, ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణకు సూచించారు.దీంతో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ)రాజ శేఖర్,వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ లు కారేపల్లి క్రాస్ రోడ్ ను సందర్శించి సైడ్ కాలువలకు



కొలతలు వేశారు.సంబంధిత ప్రతిపాదనను ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బానోతు రాందాస్,మాజీ వార్డు సభ్యుడు సిద్దంశెట్టి నాగయ్య,బిఆర్ఎస్ యూత్ నాయకులు షేక్ సైజన్,సురభి సాగర్,షేక్ పెద్ద పాష,గ్రామ పెద్దలు కంసాని వెంకన్న, అనుముల నర్సయ్య,సైజన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాష్ట్రంలోఇక సులభంగాకులధ్రువీకరణ పత్రాలజారీ

నేలకొండపల్లి సెప్టెంబర్ 13 విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోకుల ధ్రువీకరణ పత్రాలను సులభంగా పొందేలా 'మీ సేవ' నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు(ప్రత్యేక కేసులు మినహా) ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు.గతంలో ప్రతి దరఖాస్తుకు కొత్తగా తహసీల్దార్ ఆమోదం పొందాల్సిన అవసరం ఉండేది. దీనివల్ల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం ఏర్పడుతుండడంతో.ఈ సమస్యను నివారించడానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో.. మీ సేవ విభాగం దీనిపై దృష్టిపెట్టింది. సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తహసీల్దార్లతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించిన అనంతరం తాజా మార్పులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా ఈ మార్పును 15 రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇప్పటికే 17,571 మంది ఈ సేవను విజయవంతంగా పొందారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. కొత్తగా జారీ చేసే సర్టిఫికెట్‌లో గతంలో ఆమోదించిన అధికారి వివరాలు, తిరిగి జారీ తేదీ ఉంటాయి.

### ఈ ప్రక్రియను15 రోజుల క్రితమే అమల్లోకి తెచ్చారు ఇప్పటికే 17 571మంది కులధ్రు వపత్రాలు పొందారు




ప్రత్యేక కేసుల్లో(ఉదాహరణకు హిందూ ఎస్సీ నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి బీసీ-సీ కిందకు వస్తే.. జీవో ఎంఎస్ నం.3, తేదీ 9.9.2020 ప్రకారం) దరఖాస్తును గత ప్రక్రియ ప్రకారం ఆమోదం కోసం పంపిస్తారు.

సేవను ఎలా పొందాలంటే. పాత సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే: మీ సేవ కౌంటర్‌లో ఆ నంబర్‌ను అందించడం ద్వారా కొత్త ప్రింటవుట్ పొందవచ్చు.నంబర్ తెలియకపోతే: మీ సేవ సిబ్బంది మీ జిల్లా, మండలం, గ్రామం, ఉప-కులం, పేరు ఆధారంగా శోధిస్తారు. మరిన్ని వివరాల కోసం మీ సేవ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

## స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్‌లో గృహిణి హత్య

### - నిందితులను రాంచీలో పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు


కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర)బీ కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్‌లో గృహిణి రేణుక అగర్వాల్ (50) హత్య కేసును సైబరాబాద్ పోలీసులు వేగంగా ఛేదించారు. ఇంటి పనిమనిషి హర్షకుమార్ (20), పొరుగు ఫ్లాట్‌లో పనిచేసే రోషన్ సింగ్ (22) కలిసి రేణుకను హత్య చేసినట్లు విచారణలో బయటపడింది. వీరికి తోడ్పడిన రాంచీకి చెందిన రాజు వర్మ (19)ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురూ జార్ఖండ్ రాష్ట్రానికి చెందినవారే.10 సెప్టెంబర్ ఉదయం రేణుక భర్త, కుమారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళిన వెంటనే, హర్షకుమార్, రోషన్ సింగ్ కుట్రపన్ని రేణుకపై దాడి చేశారు. ఆమె చేతులు కట్టి గొంతు కోసి హత్య చేశారు. అనంతరం బంగారం, నగదు, గడియారాలు, మొబైల్ ఫోన్లు దోచుకొని రాంచీకి పారిపోయారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాంచీలో పట్టుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. రోషన్




సింగ్‌పై గతంలో రాంచీలో మూడు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీటిలో హత్యాయత్నం (307 సెక్షన్), దొంగతనం (379 సెక్షన్) కేసులు ఉన్నాయి. బంగారు నగలు,16 గడియారాలు, 2 మొబైల్ ఫోన్లు ఇంటి తాళం చెవి, రోల్డ్‌గోల్డ్ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్ హత్య కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీస్ బృందాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# జనగామ జిల్లా బిజెపి సేవ పక్షం పట్టణ కార్యశాల

జనగామ సెప్టెంబర్ 13( విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా కేంద్రంలో జూబ్లీ ఫంక్షన్ హాల్ లో బిజెపి జనగామ పట్టణ సేవా పక్షం కార్యాశాల నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, పాల్గొని మాట్లాడుతూ ఈనెల 17న మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మరియు తెలంగాణ విమోచన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరాలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని 15 రోజుల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ చిత్రలేఖనం వ్యాసరచన పోటీలో మారథాన్ టు కే రన్ మరియు మొక్కలు నాటుడు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటి అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, సీనియర్



నాయకులు కీర్తి, నరసయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, తోకల హరీష్, పట్టణ ఉపాధ్యక్షులు సూరజ్, ప్రసాద్, రమేష్, దాసరి శివకృష్ణ, గోధుమల అశోక్, రఫా కార్ సింగ్, క్రాంతి, చందు,మొదలగు వారు పాల్గొన్నారు

## సైబరాబాద్‌లో ఐదుగురు ఇన్స్పెక్టర్ల బదిలీ – సీపీ ఆదేశాలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ కమిషనరేట్‌లో కొంతమంది సివిల్ ఇన్స్పెక్టర్ల బదిలీ, పోస్టింగులు చోటుచేసుకున్నాయి. పరిపాలనా కారణాల వల్ల వెంటనే అమలులోకి వచ్చేలా సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాల నిసారం కేతురి నరసింహా %-% జాగదీరి గుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్హెచ్ఓ గా పనిచేస్తూ, ఐటి సెల్, సి పి ఓ కు బదిలీ అయ్యారు. పరుపల్లి అంజనేయులు %-% ఐటి సెల్, సిపిఓ లో ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తూ, నర్సింగి ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ గా నియామకం అయ్యారు. బి. వెంకటేశం %-% కుకటపల్లి డి.ఐ.గా పనిచేస్తూ, జాగదీరి గుట్ట ఎస్ హెచ్ ఓ గా బదిలీ అయ్యారు. బి. అంజి రెడ్డి %-% వి ఆర్ సైబరాబాద్ నుండి ఎస్ ఓ టి , మాధాపూర్కి బదిలీ అయ్యారు. ఎం. కొండల్ రావు %-% వి ఆర్ సైబరాబాద్ నుండి కుకటపల్లి డి.ఐ.గా నియామకం అయ్యారు. కొత్తగా నియమితులైన ఇన్స్పెక్టర్లు తమ తమ పదవుల్లో తక్షణమే బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ బదిలీలతో సైబరాబాద్‌లో పోలీసు విభాగంలో పనిచేసే విధానంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా: బచ్చు శ్రీనివాస్



యాదాద్రి సెప్టెంబర్ 13 వలిగొండ (విజన్ ఆంధ్ర) శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ 2025 అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నాకు ఈ అవకాశాన్ని కల్పించిన శివాజీ యువజన సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా మైసొల్ల రాంనర్సు ప్రధాన కార్యదర్శులుగా మైసొల్ల శ్రీకాంత్ రేగురి అమరేందర్ కుంభం వెంకటరమణారెడ్డి కోశాధికారిగా మాటూరి కృష్ణ పాతకోట నరేష్ ఉపాధ్యక్షులు కూర వెంకటేష్ బుంగమట్ల శ్రీకాంత్ దంతూరి అరుణ్ కుమార్ కీర్తి వెంకటేష్ మైసొల్ల ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్ అప్పిశెట్టి సంతోష్ గంగాధరి దయాకర్ పిట్టల ఋషికేశవులు మైసొల్ల రమేష్ మైసొల్ల మత్స్యగిరి నీరుడు కృష్ణ ప్రసాద్ దోగిపర్తి సంతోష్ బుంగమట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# వార్షికోత్సవం జయప్రదం చేయండి

స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 17న జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పిలుపునిచ్చారు. జనగామ జిల్లా

స్టేషన్ ఘన్ పూర్ మండలం రంగరాయ గూడెంలో శనివారం సిపిఎం జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ముగింపు సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ అఖిల భారత కార్యదర్శి ఎంఏ బేబీ వస్తున్నారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను, వార్షికోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడేపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, మునిగే నరసింహులు, తోడెంగల ఐలయ్య, మంద మహేందర్, నెలమంచ వెంకట్ రెడ్డి, జిల్లపల్లి కొమరయ్య, వంగపండ్ల సోమయ్య, పోలాసు కిష్టయ్య, మంద ఇలిసన్, సట్ల రాజు, నెలమంచ రాంరెడ్డి, దాసరి కొమురయ్య, దైద కుమార్, గొడిశాల యాదగిరి, లింగనబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ మనసులోని భావాలకు అద్దం

### - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

### -జగద్గిరిగుట్టలో ఏఆర్ క్యాప్చర్స్ స్టూడియో ప్రారంభం



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13: (విజన్ ఆంధ్ర)బీ "మనలోని భావాలకు భాష్యం చూపే కళ ఫోటోగ్రఫీ" అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. 126వ డివిజన్ జగద్గిరి నగర్‌లో కె.అభిషేక్ రెడ్డి, జి.రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఏఆర్ క్యాప్చర్స్' నూతన స్టూడియోను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని, అభిషేక్ రెడ్డి, రాకేష్ కృషి అభినందనీయమని ప్రశంసించారు. స్టూడియో మరిన్ని శాఖలుగా విస్తరించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మాధవరం రోజాదేవి రంగారావు, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, అలాగే మల్లేష్ గౌడ్, అజమ్, మెట్ల శ్రీను, శశిధర్, బండ మహేందర్, వెంకటేష్, యాదగిరి, అమర్నాథ్, లక్ష్మణ్ బక్క, బిఎస్ఆర్ నాని, సయ్యద్ సాజిద్, మనోజ్, విఘ్నేష్, ఖయ్యూమ్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ యాజమాన్యం వేధింపులు మితిమిరాయి

### టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్

పరిగి, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర ): ఆర్టీసీలో యూనియన్లు లేకపోవడంతో యాజమాన్యం వేధింపులు మితిమీరాయని టిజిఆర్టీసీ టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పికెట్ డిపోలో రాజు అనే డ్రైవర్ను కేఎంపిఎల్ తక్కువ వస్తుందని 15 రోజులు ట్రైనింగ్ కు పంపుతూ 15 రోజులు వేతనం లేకుండా ట్రైనింగ్ చేయాలని లెటర్ ఇవ్వడం లో యాజమాన్యం ఎంత తప్పిదం చేస్తుందో ఎండి సజ్జనార్ గుర్తించాలని అన్నారు. ప్రయాణికులు అధికంగా ఎక్కిన, ట్రాఫిక్ జామ్ అయినా, వర్షాలు పడుతున్నప్పుడు నెమ్మదిగా బస్సు నడిపినా కేఎంపిఎల్ తక్కువ వస్తుంది దానికి పనిష్మెంట్ గా జీతం లేకుండా ట్రైనింగ్ ఇవ్వడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ట్రేడింగ్ కు ఎన్ని రోజులు పంపిన వేతనం ఇచ్చే వారని ఇప్పుడు ఇలా వెట్టి చాకిరి చేయుమని వేధించడం ఏమిటని అన్నారు . వెంటనే అట్టి డ్రైవర్ కు 15 రోజుల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలా డిపోలలో చిన్న చిన్న వాటికి సస్పెండ్ చేయడం, వేధించడం, చట్ట వ్యతిరేక డ్యూటీలు చేయించడం బలవంతంగా ఒక్కరితోనే టీమ్ తో డ్యూటీలు చేయించడం, రాష్ట్రవ్యాప్తంగా చిన్న చిన్న వాటికి ఇంక్రిమెంట్లు కట్ చేయడం, సస్పెండ్ చేయడం, రిమూవ్ చేయడం, మానసికంగా, శారీరికంగా ఇబ్బందులు పెట్టడం యాజమాన్యం మానుకోవాలని



హెచ్చరించారు. అంతేకాకుండా ఇప్పటికిని యూనియన్లు లేకపోవడంతో 2021 వేతన సవరణ, 2025 వేతన సవరణ చేయకపోవడం, నైట్ అవుట్ అలవెన్స్ బేటాలు పెంచకపోవడం, డబుల్ డ్యూటీ కి డబుల్ వేతనం ఇవ్వకపోవడం ఇలా రకరకాలుగా వేధించడం జరుగుతుందని అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గతో యూనియన్ లను అనుమతించి ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేసి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన సమస్యలు పరిష్కరించాలని హనుమంతు ముదిరాజ్ కోరారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

### - రాజీ పడదగ్గ కేసుల సత్వర పరిష్కారం

### - 89,72,630/- వసూళ్లు

### - మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి



జహీరాబాద్ సెప్టెంబర్ 13 (విజన్ఆంధ్ర) : జహీరాబాద్ కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ కోర్టు విభాగంలో 89 బ్యాంకు కేసులు, 14 సైబర్ క్రైమ్ కేసులు, 6 సివిల్ కేసులు పరిష్కారం కాగా రూ. 89,08,130/- వసూలయ్యాయి. అలాగే ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు, ఎడియం కోర్టు విభాగంలో 8 సివిల్, 44 క్రిమినల్ కాంపౌండ్, 37 అడ్మిషన్, 9 ఎక్సైజ్ కేసులు పరిష్కారం అవగా రూ. 64,500/- వసూలయ్యాయని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీస్లు, కోర్టు సిబ్బంది, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది కలగా కూడదు

### అయిజ ఎస్సై శ్రీనివాసరావు





అలంపూర్ సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ నుంచి కర్నూలు కి పోయే అంతర్ రాష్ట్ర రహదారి పెద్ద వాగు బ్రిడ్జి పై పెద్ద గుంత పడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే అయిజ ఎస్సై శ్రీనివాసరావు దగ్గర ఉండి గుంతకు మొరం వేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మరమ్మతు పనులను శరవేగంగా చేయిస్తున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## జన జీవన స్రవంతిలోకి పోతుల పద్మావతి



గద్వాల సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల పద్మావతి అలియాస్ కల్పనా జ్యోతి, అలియాస్ సుజాత ప్రభుత్వం ముందు శనివారం పోలీసు ఉన్నతాధికారుల ముందు లొంగిపోయారు.

గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన పోతుల పద్మావతి తండ్రి మృతి చెందగా తల్లి, ముగ్గురు సోదరులు ఒక సోదరి ఉన్నారు. ఈమే పదో తరగతి వరకు ఐజలో, ఇంటర్మీడియట్ గద్వాలలో చదివారు. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతుండగా రాడికల్ విద్యార్థి సంఘం వైపు ఆకర్షితురాలై చివరకు అడవి బాట పట్టారు. తన 43 ఏళ్ల ఉద్యమ జీవితంలో ఒక్కసారి మాత్రమే పెంచికలపాడు గ్రామానికి వచ్చిన ఆమె మరెప్పుడు కూడా కుటుంబ సభ్యులు కానీ సన్నిహితులను కానీ కలవలేదు. అనేకసార్లు తృటిలో ఎన్కౌంటర్ నుంచి ఆమె తప్పించుకున్నారు. ఏదో ఒక రోజు ఎన్కౌంటర్ కు గురవుతుందని భావిస్తున్న తరుణంలో ఆమె పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. ఈ వార్తతో కుటుంబం, గ్రామం ఆనందమయం అయింది.

## గద్వాల్ సంస్థాన సంప్రదాయాలను కొనసాగిస్తాం

### సంస్థాన వారసుడు, టీజీవీకే హెూటల్స్ జేఎండీ కృష్ణరామ్‌భూపాల్

గద్వాల సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర) తమ పూర్వీకుల సంప్రదాయాలను, సాంస్కృతిక వారసత్వాన్ని తాము కొనసాగిస్తున్నామంటూ గద్వాల్ సంస్థానం వారసుడు, తాజ్ జీవీకే హెూటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణరామ్‌భూపాల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హెూటల్ తాజ్‌కృష్ణాలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గద్వాల్ సంస్థానానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ ప్రాంత సంప్రదాయాలను పరిరక్షించడంలో సాంస్కృతిక నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో మా సంస్థానం మొదటి నుంచీ కీలక పాత్ర పోషిస్తోంది. అందులో భాగంగానే నవరాత్రి వేడుకల సందర్భంగా ఈ నెల 23, 24 తేదీల్లో జోగులాంబ ఆలయ ప్రాంగణంలో పరంపర ఫౌండేషన్ సహకారంతో గుడి సంబరాలు నిర్వహించనున్నామని,కుటుంబ సభ్యులు, సంస్థానం ప్రతినిధులతో కలిసి అమ్మవారికి గద్వాల్ చీరలను సమర్పిస్తాం,ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలిరావాలని కోరారు. తిరుమల వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగానూ ఆగస్టు 28న



తితిదేకు చేనేతకారులతో కలిసి ఏరువాడ జోడు పంచెలను అందజేశాస్థామని తెలిపారు. ఈ సంప్రదాయం గత నాలుగు శతాబ్దాలుగా కొనసాగుతోంది అని గుర్తుచేశారు.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ దగాకోరు రాజకీయాలు

### అసెంబ్లీ లో మద్దతు ఇచ్చినా అమలుకు వెనుకడుగు

### బీజేపీని అప్రదిష్ట పాలు చేయటం దిగజారుడుతనం

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ ఆగస్టు 7 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలాన్బీసీ రిజర్వేషన్ల పెంపు హామీపై కాంగ్రెస్ సర్కారు తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటూ కేంద్రాన్ని బద్నాం చేసే రాజకీయాలు చేస్తూ బీసీలను మోసం చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నేటికి 20 నెలలు కావస్తున్నా హామీలకు అతీగతీ లేదన్నారు. నిర్మల్ జిల్లా ముధోల్ నియోజవర్గ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును గత మార్చిలో అసెంబ్లీ ఆమోదించిందని , ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతిచ్చారన్నారు.నాలుగు నెలలుగా రేవంత్ సర్కారు బీసీ రిజర్వేషన్లపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని, బిజెపిని బద్నాం చేసే రాజకీయ డ్రామాలు చేస్తూ బీసీలను మభ్యపెడుతూ మోసం చేస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేతలే ముఖం చాటేసారని, ఇది ఆ పార్టీలో చిత్తశుద్ధికి అద్దం పడుతోందని ఎద్దేవా చేశారు. సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ వంటి కాంగ్రెస్ అగ్రనేతలెవరూ రేవంత్ రెడ్డి నిర్వహించిన ధర్నాకు రాకపోవడంతో రెండు అంశాలపై స్పష్టత వచ్చిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలకు రేవంత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం లేదని, బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని తేలిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి, ఒంటెత్తు పోకడ, ఏకపక్ష వైఖరితో విసిగిపోయిన కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రిని మార్చాలని చూస్తోందని గతంలోనే స్పష్టం చేశామన్నారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకునేందుకు రాహుల్ భజన చేస్తున్నారన్నారు. ఆయన తన స్థాయికి మించి ప్రధాని విమర్శించడం ద్వారా రాహుల్ గాంధీని ప్రసన్నం చేసుకోవాలని చూస్తున్నారన్నారు. మోదీని గద్దె దించడం సోనియా, రాహుల్ వల్లే కాలేదు, బచ్చా రేవంత్ రెడ్డి వల్ల అవుతుందా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ నేతలు రావుల రామ్ నాథ్ తదితరులున్నారు.

## తుంగతుర్తి రోడ్డు గుంతలతో ప్రజలు ఇబ్బందులు

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ ఆవేదన

తుంగతుర్తి, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల ప్రధాన రహదారి గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల వల్ల ప్రయాణికుల నడుము నొప్పులు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్ %డ% బి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగిందని రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. గత నెల 25న సమర్పించిన మెమోరాండం, ఈ నెల 3న జరిగిన బహిరంగ విచారణ తర్వాత కూడా పనులు ప్రారంభం కాకపోవడం బాధాకరమని జ్ఞాన సుందర్ అన్నారు. ప్రతి రోజూ రేపు



చేస్తామని చెబుతూ అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లక ముందే తక్షణమే రోడ్డు మరమ్మత్తులు ప్రారంభించాలని ఈ రోడ్డు మీద నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే మందుల సామేలు జిల్లా కలెక్టర్ కు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చైతన్యం తోనే వడ్డెరల అభివృద్ధి

### జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్

### - చేవెళ్ల మండల అధ్యక్షునిగా దండగుల (వడ్డే) లింగం



చేవెళ్ళ,సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : చైతన్యంతోనే వడ్డెరల అభివృద్ధి సాధ్యమని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అన్నారు. శనివారం నగరంలోని అత్తాపూర్‌లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, గౌరవాధ్యక్షులు రూపాన్ని లోకనాథం, రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి దేరంగుల రామచంద్రయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య, వైద్యం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వడ్డెరలలో చైతన్యం రావాలని, ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక్కరైనా ఉన్నత విద్య సాధించాలని కోరారు. సమాజ సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, యువత రాజకీయాలలో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని, వడ్డెర సమాజ ఐక్యతపై పిలుపునిచ్చారు. సమావేశంలో భాగంగా జిల్లా, మండలాల కమిటీలను ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా దండుగుల లింగం ఏకగ్రీవంగా ఎన్నుకోబడి నియామక పత్రం అందుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దేరంగుల శివకుమార్, కార్యదర్శిగా దండుగుల మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా ఇడగొట్టి లక్ష్మణ్, కోశాధికారిగా దేరంగుల కుమార్, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజు, సాయిరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు విభిన్న వృత్తుల్లో రాణించాలి

### ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, 13 సెప్టెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రగతి జూనియర్ కళాశాల యం. పి.హెచ్.డబ్ల్యు ప్రథమ సంవత్సర విద్యార్థినులకు క్యాపింగ్ వేడుకలు కార్యక్రమాన్ని స్థానిక కోలా అభిరామ్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి విద్యా కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థినులను అభినందించారు. మీరు ఎంచుకున్న నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైనదని, బాధ్యతతో కూడుకున్నదని, మీరు భవిష్యత్తులో ఈ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ అంబాదాస్ మాట్లాడుతూ ఈ రోజు నుండి నర్సింగ్ వృత్తిలో ప్రవేశిస్తున్న విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి, కళాశాల నర్సింగ్ ఉపన్యాసకులు సంధ్య,నిరీక్షణ మరియు మిగతా ఉపన్యాసకులు భాస్కర్ రెడ్డి, బిక్షపతి, అనిల్, కృష్ణ, కనకరాజు, సాయినాథ్, భానుచందర్, సంతోషి కుమారి, అస్మా, భాస్కర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# నీటి శుద్ధి యంత్రం అందజేత

తానూర్, సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర): మండలంలోని ఎల్వి గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక నీటి శుద్ధి యంత్రాన్ని బహుకరించారు, వర్షాకాలంలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించి, ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది,ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, తాను పెద్దగా చదువుకోకపోయినా, సమాజానికి ఏదైనా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఫౌండేషన్‌ను స్థాపించానని పేర్కొన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సౌకర్యం కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని ఫౌండేషన్ తెలిపింది, ఈ సహాయం ద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడగలమని వారు తెలిపారు.

## షిర్డీ హిల్స్ బస్తీలో పాదయాత్ర - సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న కార్పొరేటర్ జగన్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్ శనివారం షిర్డీ హిల్స్ బస్తీలో పాదయాత్ర నిర్వహించారు. ప్రజలతో మమేకమై వారి ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్ పాల్గొనగా, షిర్డీ హిల్స్ బస్తీవాసులు పెద్ద ఎత్తున హాజరై పాదయాత్రను విజయవంతం చేశారు. బస్తీ సమస్యలపై దృష్టి సారించి ప్రజలతో నిత్యం ఉంటూ, వారికోసం పనిచేస్తున్న కార్పొరేటర్ జగన్ కి షిర్డీ హిల్స్ బస్తీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



"మన బస్తీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టే నాయకుడు దొరకడం అదృష్టం" అని షిర్డీ హిల్స్ ప్రెసిడెంట్ బండ మహేందర్ అన్నారు.

## సింగారంలో పోలీస్ అధికార లాంఛనాలతో
# హెడ్ కానిస్టేబుల్ బాలయ్య అంత్యక్రియలు

### పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ అధికారులు



అచ్చంపేట సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం , ఈగలపెంట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సర్వాది బాలయ్య (60) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మరణించారు కాగా శనివారం అచ్చంపేట మండలంలోని సింగారం ఆయన సొంత గ్రామంలో పోలీస్ అధికార లాంఛనాలతో బాలయ్య అంత్యక్రియలు నిర్వహించారు బాలయ్య మృతదేహానికి పుష్పగుచ్ఛాలు వేసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సంతాపం తెలియజేశారు వివిధ పార్టీల నాయకులు అధికారులు అంత్యక్రియలో పాల్గొని సంతాపం తెలియజేశారు పుష్పగుచ్ఛాలొంచి ప్రగాఢ సంతాపం తెలిపారు పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందాడు గత కొంతకాలంగా వివిధ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఇంటలిజెన్స్ విభాగంలో కూడా పనిచేస్తున్నాడు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ మంచి సేవలు అందించారు ప్రజల మధ్య మమేకమై మంచి గుర్తింపు పొందిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నటువంటి వ్యక్తి బాలయ్య అకస్మాత్తుగా మరణించడం తోటి ఉద్యోగులు బంధువులు కుటుంబ సభ్యులు తీవ్ర కంటతడి పెట్టారు పోలీస్ ఉద్యోగం చేసుకుంటూ తన ఇద్దరు పిల్లల్ని మంచి ఉన్నత స్థాయి స్థిరపడ విధంగా విద్యాబోధన చేయడం జరిగిందని ఆయన గురించి మంచి అభిప్రాయం వ్యక్తం చేశారు బాలయ్యకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ఆయన అంత్యక్రియలు నాగర్ కర్నూల్ అచ్చంపేట కొల్లాపూర్ లింగాల బల్మూర్ అమ్రాబాద్ తదితర పోలీస్ స్టేషన్ల సిఐలు ఎస్ఐలు డిఎస్పీలు సిబ్బంది పాల్గొన్నారు

## చేవెళ్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దండుగుల లింగం

చేవెళ్ల,సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ అత్తాపూర్‌లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో చేవెళ్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షునిగా దండుగుల (వడ్డే) లింగం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. దేరంగుల శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా, దండుగుల మల్లేష్ కార్యదర్శిగా, ఇడగొట్టి లక్ష్మణ్ సంయుక్త కార్యదర్శిగా, దేరంగుల కుమార్ కోశాధికారిగా నియమితులయ్యారు. సమాజ ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.



## జిల్లా స్థాయి 'కళా ఉత్సవ్' పోటీల్లో అద్భుతంగా రాణించిన వాగ్దేవి విద్యార్థులు

తానూర్,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యా నికేతన్ హైస్కూల్ విద్యార్థినులు జిల్లా స్థాయి 'కళా ఉత్సవ్' పోటీల్లో అద్భుతంగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు,శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్లో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థినులు పి. చైతన్య, సంస్కృతి, లౌక్య, ప్రాప్తి, మరియు ఎస్. చైతన్య లు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి, వారి ప్రతిభను గుర్తించిన పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ వారిని అభినందించి, బహుమతులను అందించారు, ఈ కళా ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థినులు తెలిపారు, వాగ్దేవి విద్యార్థుల కళా ప్రదర్శన 'అదుర్స్' అని అందరూ కొనియాడారు..

# చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తా..



**-పేద ప్రజల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**

**-చెంచుపల్లిలో రూ 143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర**

రేగొండ,సెప్టెంబర్13( విజన్ ఆంధ్ర):ఆధునిక యుగంలో అత్యంత దయనీకంగా జీవిస్తున్న చెంచుపల్లె గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి అరుగుడు దాక తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర చెంచుపల్లెలో చెంచులకు భరోసా కల్పించారు. గోరి కొత్తపల్లి మండలంలోని చెంచుపల్లి గ్రామానికి సౌకర్యం కలిపించే రహదారి నిర్మాణానికి ఐటీడీఏ సహకారంతో రూ.143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎస్సార్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన
16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే అందజేశారు.భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చెంచుపల్లి గ్రామంలో ఐటీడీఏ నిధులు రూ.143.19 లక్షలతో చెంచుపల్లి నుండి ఆర్ అండ్ బీ రోడ్డు రేగొండ మండల కేంద్రం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, టెంకాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన వేదికపై గ్రామానికి చెందిన మొత్తం 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. చెంచుపల్లి గ్రామం ప్రభుత్వ భూమిలో చెంచుపల్లి గ్రామ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను చెప్పులరిగేలా తిప్పించుకొని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే, అది చూసి ఓర్చుకోలేక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళల, పేదల సంక్షేమం గుర్తుకు రానివారు, అధికారం కోల్పోయాక మహిళలు పేదల సంక్షేమం గురించి సన్నాయి నొక్కులు నొక్కుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరిగే పరిస్థితి లేకుండేదని, కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీగా బస్సు ఎక్కి తిరిగే పరిస్థితి ప్రస్తుతం మహిళలకు ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఫ్రీ జర్నీ పథకమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు అందజేస్తూ, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడమే కాకుండా, పెట్రోల్ బంకులకు ఓనర్లను కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను వృధా చేయకుండా, మంచిగా సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి పథంలో స్వయం సహాయక సంఘాల నడుపు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొత్తపల్లిగోరి, రేగొండ మండల ప్రజా ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా చెంచుపల్లి గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యే గండ్రను కోరగా అన్ని సౌకర్యాలను కలిగించే చెప్పలేను ఆదర్శంగా తీర్చిదిద్దుతానాన్ని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఎమ్మెల్యే గండ్ర వెంట ఐటీడీఏ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె నరేష్, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య,సూధనబోయిన ఓం ప్రకాష్, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కృష్ణయ్య, ఆలయ చైర్మన్ ములకనూరు భిక్షపతి,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,వీరబ్రహ్మం, మేకల భిక్షపతి, తోకల సురేందర్ రెడ్డి, మహమ్మద్ సాబీర్, గంగుల రమణారెడ్డి, ఎర్ల మల్లారెడ్డి, వావిలాల రమేష్, బండి మల్లయ్య,అల్లె దేవేందర్, నాగపురి శ్రీనివాస్, మొట్ట కిరణ్, నిమ్మల విజేందర్, చల్లగురువుల సుదర్శన్, ముద్దమల్ల రవి, మైస భిక్షపతి, పట్టెం శంకర్, కోయిల క్రాంతి, మాజీ సర్పంచ్ బొజ్జం రవి, కట్ల చిన్ని, శంకరయ్య, నాంసాని రాంబాబు తదితర గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.



## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) ముత్తారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ముత్తారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పోటీ యుగంలో ఫోటోగ్రఫీ రంగంలో నూతన సాంకేతికతలను తెలుసుకోవడానికి ఈ ఎక్స్‌పో ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లంతా ఈ ట్రేడ్ ఎక్స్‌పోలో పాల్గొని అవగాహన పెంచుకోవాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ పాల్గొన్నారు. ముత్తారం మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమ వీరస్వామి, మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్, మండల కోశాధికారి సముద్రాల రాజేందర్, గుట్ల తిరుపతి, సముద్రాల శంకర్, రాజు, క్రాంతి, ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయండి

**కేటీఆర్ సూచనలు**

**వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), సెప్టెంబర్ 13 బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తరువాత జైపాల్ యాదవ్ మాట్లాడుతూ %-% "పార్టీకి పూర్వయుగం తెస్తాం. కార్యకర్తలంతా ఐక్యంగా కృషి చేస్తే విజయాన్ని ఖాయం చేస్తాం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి, ఆమనగల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాన్ని ఆపాలి

**బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి**

**బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పక్క**

**సోషల్ మీడియాలో కాకుండా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి కలిసి రావాలి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో జరిగిన సంక్షేమ పథకాల చెక్కుల కార్యక్రమంలో బోథ్ రెవిన్యూ డివిజన్ గురించి ప్రస్తావిస్తూ ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడిన మాటలను ప్రతిపక్ష పార్టీల సోషల్ మీడియాలలో అబద్ధపు అసత్య ప్రచారాలు చేయడం తగదని, నిజాన్ని ప్రజలకు తెలిపినందుకు ఓర్వలేకనే దుష్ప్రచారానికి తెరలేపారని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డ గంగారెడ్డి బోథ్ పట్టణంలో...
ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి పక్కాగా వెళ్తున్న సందర్భంలో ఓటమి భయంతోనే బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు రాష్ట్ర మంత్రి పై అసత్య ప్రకటనలను ప్రచారం చేస్తున్నారని వీటిని ప్రజలు నమ్మరని, రాబోయే పది సంవత్సరాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ సీట్లు కైవసం చేసుకుంటున్నారని భీమా వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెవెన్యూ డివిజన్ కోసం మంత్రి పై ఒత్తిడి తీసుకు వస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో బోథ్ రెవెన్యూ డివిజన్ ఉందని ఉద్దేశపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే రెవెన్యూ డివిజన్ ని రాజకీయాల వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, అలాపటి అచ్చుతానంద రెడ్డి, జగన్, కౌసర్, కాయిపల్లి శ్రీనివాస్, ఫెరోజ్, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఆశ్రమ వర్కర్ల వేతనాల జీవో నిలిపివేయాలి

**ఉద్యోగ భద్రత కల్పించాలి - సీఐటీయు**

**ప్రారంభమైన హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మె**

కారేపల్లి,సెప్టెంబర్ 14(విజన్ ఆంధ్ర) గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్,పార్ట్ టైం వర్కర్లకు వేతనాల చెల్లింపుకు 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను నిలిపివేయాలని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్కర్లు నిరవధిక సమ్మెకు దిగారు.శాంతినగర్,మేకల తండా ఆశ్రమ పాఠశాలలు,కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలల గర్ల్స్ హాస్టల్స్ వద్ద సమ్మె కేంద్రాలను సీఐటీయు నేత కే.నరేంద్ర సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో ఇచ్చిన జీఓ నెంబర్ 64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు పూనుకోవటం ద్వారా గిరిజన కార్మికులకు నెలకు రూ.4 వేల నుండి రూ.15 వేల వరకు వేతనాలు తగ్గుతున్నాయన్నారు.హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం సిగ్గుచేయడానికి కే నరేంద్ర విమర్శించారు.జీవో 2012 సవరించి 2014 నాటికి ఐదు




సంవత్సరాలు సర్వీస్ ఉన్న ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలన్నారు.రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని,రూ.5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని,గత సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధఅతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు భూక్య శివనాయక్ సంఘీభావం తెలిపారు.ఈ సమ్మెలో యూనియన్ నాయకులు బమ్మల అనంత రాములు,నందియా,మాతఅ,సారంగి,పద్మ, నరస్వతి,కళావతి,లక్ష్మి,గురువమ్మ, శ్రీను, రాధమ్మ,బుజ్జయ్య,స్వరూప,నాగయ్య, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**సిద్దిపేట సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 13 : నిజాం నిరంకుశ పాలనకు,భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే అని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని,హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసింది ఎర్రజెండానే సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి లో శనివారం రోజున తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా అక్కన్నపేట మండలం సీపీఐ అక్కన్నపేట మండల సమితి ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంద పవన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి,గౌరవెల్లి వాస్తవ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు వేముల నర్సింహులు, చీకట్ల ముత్తయ్యలకు పూలమాల వేసి పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మంద పవన్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ వ్యవస్థ,భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో తెలంగాణ రైతాంగం నిర్వహించిన వీరోచిత పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని,భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయకుండా తమ గుప్పిట్లో



పెట్టుకుని బానిసలుగా చేసిన నిజాం సర్కారును గద్దె దించిన సాయుధ పోరాట చరిత్రను బిజెపి నేతలు వక్రీకరించి అబద్దాలతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ మత విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు.హిందూ ముస్లింలు కలిసి సంఘటితంగా నియంతృత్వ నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా చేసిన పోరాటమే సాయుధ పోరాటమని, ఇది నిజమైన చరిత్ర అని దీనిని వక్రీకరిస్తే బిజెపి నేతలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ముమ్మాటికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు.దోపిడి దురహంకారం, అసమానత్వాన్ని, రూపుమాపేందుకు సాయుధ పోరాటం సాగిందని, తెలంగాణ సాయుధ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉద్యమించాలని,సాయుధ పోరాట యోధుల త్యాగాలను, దేశభక్తిని, పోరాటాన్ని గౌరవించడం తెలుసుకోవడం యువత బాధ్యత అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, ఆత్మగౌరవం కోసం తెలంగాణ గడ్డపై మట్టి మనుషులు చేసిన పోరాటాలకు 77 ఏళ్ళు నిండాయని తెలంగాణ ప్రాంతంలో నాటి నైజాం రాచరిక పాలనలో అణిగిపోయి బాంచను నీ కళ్ళు మొక్కుతా అన్న ప్రజలచేత బందూకులు పట్టిన పట్టించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని,తెలంగాణ రైతాంగ పోరాట చరిత్ర ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించబడిందని ఆయన గుర్తు చేశారు..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో హుస్నాబాద్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని,హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం, గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్ కోసం సీపీఐ చేసిన పోరాటాలు ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు.అమరుల ఆశయ సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ముల భాస్కర్,యెడల వనేశ్, జేరిపోతుల జనార్దన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎగ్గోజు సుదర్శన చారి,మిట్టపల్లి సుధాకర్,అక్కన్నపేట మండల నాయకులు మంద శ్రీనివాస్,గాంభీరపు మధు,బైరి భిక్షపతి, మిట్టపల్లి మొండయ్య,లింగాల బాబు, సొరబోయిన మొగిళి, ఇప్పకాయల సహదేవు, రాయికుంట అశోక్, మాచర్ల శ్రీనివాస్, గట్టు బాబు, బోడిగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

# గోదావరిఖని పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



ు సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అందరు వ్యవహారించాలి..

ు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

గోదావరిఖని సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ ఆదేశాల మేరకు ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో 8 టీంలతో రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్‌నగర్ తదితర ప్రాంతాల్లో శనివారం సోదాలు నిర్వహించారు.
అనుమానాస్పద వ్యక్తులను చెక్ చేసి, పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ..,కిరాయి ఇళ్లలో ఉండే ఇతర రాష్ట్రాల వ్యక్తుల పూర్తి వివరాలు సేకరించాలని గంజాయి, మత్తు పదార్థాలపై పట్టు కొనసాగుతుందని హెచ్చరించారు.

యువత ప్రవర్తనపై తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరమని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
అసాంఘిక కార్యకలాపాల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.
సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పి ఎస్ ఐ లు నవీన్, రాజేష్,వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టీజీఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ మృగాలకు శిక్ష పడాల్సిందే!

## 2012 నాటి ఘటనను, చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్న బండి సంజయ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 13 : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన అత్యాచార బాధితురాలికి అండగా ఆనాడు కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలబడి బాధితురాలి కుటుంబానికి భరోసా ఇచ్చారని బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్భయ సంఘటన జరిగిన సమయంలోనే 2012 డిసెంబర్ 17న అప్పటి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం నకిరే కొమ్ములలో ఓ యువతిని దారుణంగా గ్యాంగ్ రేప్ చేసిన నిందితులకు శిక్ష పడాలని నాటి బీజేపీ నాయకుడు, నేటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అలుపెరగని పోరాటమే చేశారు. బాధితురాలికి అండగా నిలబడి వరుసగా చేసిన పోరాటలతో నిందితులని అరెస్ట్ చేయించడమే కాకుండా వారిపై కేసు నమోదు చేయించారు. అప్పట్లో ఈకేసును తేలిగ్గా తీసుకున్న పోలీసులు బండి సంజయ్ చేసిన పోరాటం వల్లనే ఈరోజు నిందితులకు శిక్ష పడింది. కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి నాటి ఘటనను, బాధితురాలి పక్షాన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే,నాడు కోహెడ మండల యువతిని దారుణంగా గ్యాంగ్ రేప్ చేశారని తెలిసిన వెంటనే నా మనసు చలించిపోయిందని ఆరోజు కోహెడ వెళ్లిన సందర్భంగా చేసిన పోరాటాలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయన్నారు. ఆనాడు గ్యాంగ్ రేప్ చేసిన రాక్షసులకు శిక్ష పడేదాకా కదిలేది లేదని విద్యార్థులు, యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన విషయాలన్నీ నా కళ్ల ముందు మెదులుతున్నాయని, ఆనాడు ఈ ఘటనను దారి మళ్లించేందుకు అప్పటి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అయినా నేను, నాతోపాటు యువత వెనుకడుగు వేయకుండా పోరాడిన. మా పోరాటాల ఫలితంగానే నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసింది. తగిన ఆధారాలను సేకరించిన ఫలితంగా నేడు నిందితులకు శిక్ష పడింది. నేరస్తులు ఎప్పుడు చట్టం కళ్ళనుంచి తప్పించుకోలేరన్నారు. ఆలస్యమైనా, ఆ యువతికి జరిగిన అన్యాయానికి నిందితులకు తగిన శిక్ష పడిందన్నారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేను ఆది శ్రీనివాస్ ను కలిసిన నాయి బ్రాహ్మణ కుల సంఘ సభ్యులు



మేడిపల్లి / భీమారం, సెప్టెంబర్ 13 ( విజన్ ఆంధ్ర ) : మేడిపల్లి మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కుల సంఘ సభ్యులు వేములవాడ లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి నాయి బ్రాహ్మణ కులస్తులకు సంబంధించి
సంఘం భవన నిర్మాణం కోసం, నాయి బ్రాహ్మణ కులస్తులకు ప్రత్యేక నిధులు కేటాయించగలరని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు నాయి బ్రాహ్మణ కులస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ యాదవ్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మార్కెట్ కమిటీ కమిటీ సభ్యుడు బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమట్ల నరసయ్య, మార్గం నర్సారెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మద్రిపల్లి గంగాధర్, రమేష్, గణేష్, గంగాధర్, జగన్, రాజశేఖర్, శ్రీనివాస్, నరసయ్య, గంగాధర్, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాల సుధీర్ఘ పోరాటంలో అనాధల ఖాతాలో మరో విజయం



-అన్ని యూనివర్సిటీల్లో 3 శాతం రిజర్వేషన్స్ కు జీవో విడుదల

-ప్రతి ఒక్క అనాధ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలి

-అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు బొక్క వెంకటయ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర) : గత రెండు దశాబ్దాలుగా తాను చేస్తున్న పోరాటాల ఫలితంగా అనాధలకు తెలంగాణలో అన్ని యూనివర్సిటీల్లో 3 శాతం రిజర్వేషన్స్ జీవోను 132/ఎంఎస్/2025న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జిఓ ఎంసీ నెం.47ను 31-02-2010 తీయించానని, కానీ అది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో అనాధలకు 3 శాతం రిజర్వేషన్ 1వ తరగతి నుండి 10 వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ వరకు గురుకులాల్లో అమలవుతున్నాయని కానీ మిగతా డిగ్రీ కళాశాలలు, రాష్ట్రం మొత్తంలో ఉన్న ఉస్మానియాతో పాటు మిగతా యూనివర్సిటీలల్లో అమలు కాలేదన్నారు. అందుకు మెమో నం.132/ఎంసీ /2024.సం.లో తేదీ 12/02/2024 నాడు, మెమో నెం.132/ఎంసీ/2025 తేదీ12/09/2025 విద్య శాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్రం మొత్తంలో ఉన్న అనాధలకు, కేజీ టూ పీజీ, పీహెచ్డీ వరకు అన్ని స్కూల్స్ లలో, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, పీహెచ్డీ, వరకు అన్ని కళాశాలలో 3 శాతం అడ్మిషన్స్ లు తీసుకోవాలని, అన్ని యూనివర్స్ సిటీ లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కానీ కొన్ని యూనివర్సిటీస్ అడ్మిషన్స్ ఇస్తున్నారు, కొందరు ఇవ్వడంలేదన్నారు. అందుకే మళ్ళీ ఈ ఆదేశాలు ఇప్పియడం జరిగిందన్నారు. తాను ఇంటర్ చదువుకొనే టైంలో 2000 సం.లో సీటు రాక చాలా అవస్థలు పడ్డానన్నారు. అప్పట్లో గత హోమ్ మినిస్టర్ దేవేందర్ గౌడ్ నివాసం మినిస్టర్స్ క్వార్టర్స్ కుందన్ బాగులో వారి ఇంటి దగ్గర అనేకసార్లు సీటు ఇప్పిస్తారేమని కలవడానికి చాలా ప్రయత్నాలు చేశానని కానీ వారు వారు ఆపాయింట్మెంట్ ఇవ్వలేదు, కలవలేదన్నారు. ఆరు నెలల వరకు అక్కడే ఉంటూ అపాయింట్మెంట్ కోసం వెయిట్ చేసిన సాయంత్రం కాగానే పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో పెట్టేవారని, తరువాత ఉదయం విడిచి పెడితే మళ్లీ అక్కడ మినిస్టర్ క్వార్టర్స్ దగ్గర పోయి ఉండేవాడిని తెలిపారు. అలాగే ఆరు నెలలు అక్కడే ఉండవలసి వచ్చిందని, రోజు మినిస్టర్ బయకు వెళ్తుంటే కారుకు అడ్డం పండుకోవడం జరిగిందన్నారు. అప్పుడు మినిస్టర్ కారు దిగి ఎందుకు ఇలా చేస్తున్నారని అడగగా నాకు సీటు కావాలని మినిస్టర్ కి చెప్పడం జరిగిందన్నారు. మినిస్టర్ వెంబడే కలెక్టర్ తో మాట్లాడి వీరికి సీటు ఇప్పియ్యండని కలెక్టర్ కి ఆదేశించడం జరిగిందన్నారు. కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ మేడంతో మాట్లాడి నాకు సీటు ఇప్పించడం జరిగిందన్నారు. తాను అనేకసార్లు అరెస్టు కావడం, రోడ్లమీద, బస్టాండ్లలో, పోలీస్ స్టేషన్లో ఉండి చాలా ఇబ్బందులు పడ్డానన్నారు. తనలాగా రాష్ట్రంలో ఏ ఒక్క అనాధ ఇబ్బంది పడకూడదని ప్రభుత్వంతో పోరాటం చేసి అనాధల సంక్షేమం కోసం ఎన్నో జీవోలు తీయించానని తెలిపారు. గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని రోజు ఉదయం 8:30 నుండి 9:30 వరకు వారు ప్రజదర్బర్ పెట్టి ప్రజల్ని కలిసే వారుని, ఆ సమయంలో తాను వెళ్ళి రాష్ట్రంలో అనాధలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సంగతి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అనాధలపై దయఉంచి 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని వేడుకోవడం జరిగిందన్నారు. అప్పుడు సీఎం స్పందించి 3 శాతం రిజర్వేషన్ అనాధలకు కచ్చితంగా పెట్టిస్తాని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వారు అన్న మాట ప్రకారంగా జీవో ఎంఎస్ 47ను తేదీ 31. 8.2010 ఆర్డర్ ఇప్పించినారని, కానీ అది అన్ని రెసిడెన్షియల్ లో అమలు అవుతున్నదని, కానీ రాష్ట్ర మొత్తం డిగ్రీ, పీజీ కళాశాలలో పీహెచ్డీ యూనివర్సిటీలలో అనాధలకు 3 శాతం శాతం సీట్లు ఇవ్వడం లేదన్నారు. అలా ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రంలో అనాధలు తీవ్రంగా ఇబ్బందులకు గురై చదువుకోలేక పోతున్నారన్నారు. 2024 సంవత్సరంలో చాలామంది అనాధలు వచ్చి తనను వేడుకొన్నారని, అన్ని యూనివర్సిటీలలో 3 శాతం రిజర్వేషన్ అమలుకు చేయించండని, లేకపోతే మేము చదువుకోలేని పరిస్థితిలో ఉన్నామని వేడుకోగా నేను వారికి ధైర్యం చెప్పి విద్యాశాఖ సెక్రటరీతో మాట్లాడి మీకు సీట్లు ఇప్పించే విధంగా కృషిచేసి ఇప్పిస్తానని హామీ ఇచ్చినన్నారు. మెమో నంబర్ 132/ఎంసీ/2024 తేదీ 12 /02/2024 నాడు గత సెక్రటరీ ఆదేశాలు ఇచ్చినారని, అయినా ఇంకా కొన్ని యూనివర్సిటీలు అనాధలకు సీట్లు ఇవ్వడం లేదన్నారు. ఈ సంవత్సరంలో మళ్ళీ కొంత కొంతమంది అనాధలు నా దగ్గర వచ్చి మాకు యూనివర్సిటీలో 3 శాతం సీట్లు రావడం లేదని వేడుకోవడం జరిగిందన్నారు. నేను మళ్ళీ ప్రభుత్వంతో మాట్లాడి మేమో నంబర్ 132/ఎంసీ/2025, తేదీ 12.09.2025 నాడు అన్ని యూనివర్సిటీలకు విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రం మొత్తంలో ఉన్న అనాధలకు అన్ని డిగ్రీ, పీజీ కళాశాలలో పిహెచ్డి యూనివర్సిటీలలో అడ్మిషన్లు కచ్చితంగా 3 శాతం ఇవ్వాలని ఆదేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఇది అనాధల విజయంగా వెంకటయ్య పేర్కొన్నారు.

# ఘనంగా హెలెన్ కెల్లర్స్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే



మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర): బధిర విద్యార్థులకు చెందిన హెలెన్ కెల్లర్స్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమం నేరేడ్ మెట్ లోని జికె సరస్వతి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ ) సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ... లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హెలెన్ కెల్లర్స్ కళాశాల బధిర విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఫ్రీ స్కూల్ నుండి బి.కామ్ వరకు హయ్యర్ ఎడ్యుకేషన్ అందిస్తుందన్నారు. స్పెషల్ గెస్ట్ ప్రసన్న కాంత్ కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బధిర విద్యార్థులకు తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. శ్రీధర్ కులకర్ణి మాట్లాడుతూ.. బధిర విద్యార్థులు మంచిగా చదువుకుని ఉత్తమ ఫౌరులుగా ఎదగాలన్నారు. హెలెన్ కెల్లర్ ఫౌండర్ చైర్మన్, లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ...బధిర విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక డిగ్రీ కాలేజీ హెలెన్ కెల్లర్స్ డిగ్రీ కాలేజీ అన్నారు. నేడు బధిర విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని, సకలాంగులకు తీసి ఫోరు అని తెలిపారు. ప్రిన్సిపాల్ లయన్ జాజుల అంజయ్య మాట్లాడుతూ... హెలెన్ కెల్లర్స్ కాలేజీ లో చేరిన బి.కామ్ ఫ్రెషర్స్ కి స్వాగతం పలికారు. బధిర విద్యార్థుల క్యాట్ వాక్ లో పి వైష్ణవి, అబ్దుల్ ఖలీం ప్రైజ్ గెలిచారు. ఈ సందర్భంగా బధిర విద్యార్థి, విద్యార్థులు డాన్సు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డుపై వదిలి వేసిన మట్టి కుప్పలు, చెట్టుకొమ్మలను వెంటనే తొలగించాలి

### బీఆర్ఎస్ నాయకులు దాచపోయిన సాయినాథ్



మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, (విజన్ ఆంధ్ర): నేరేడ్ మెట్ శిరిడి సాయి కాలనీ లోని బేతేలు మార్థోమా శైరాన్ చర్చ్ ఎదురుగా రోడ్డుపై వదలి వేసిన మట్టి కుప్పలు, చెట్టుకొమ్మలను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు దాచపోయిన సాయినాథ్ కోరారు. స్థానికుల ఫిర్యాదుతో శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిశీలించారు. వెంటనే మల్కాజిగిరి సర్కిల్ ఏఎంహెచ్ ఓ మంజులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను ఆమెకు వివరించారు. త్వరగా ఈ రోడ్డు మధ్యలో ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని, గత 10 రోజుల నుండి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కాలనీలోని చర్చి ఎదురుగా నూతనంగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, సదరు కాంట్రాక్టర్ మట్టి కుప్పలు, చెట్టుకొమ్మలు అలాగే వదలి వేశారని వెంటనే దీనిని తొలగించక పోవడంతో శిరిడి సాయి కాలనీ వాసులు, యాదవ బస్తి వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతే గాకుండా సమీపంలోనే సెంట్ థామస్ హైట్ స్కూల్ ఉండటంతో వాహనా దారులకు, స్కూల్ విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా ఉందన్నారు. వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రీకాంత్, గంగపుత్ర రవి, సక్కుబాయి, చరణ్ అరవింద్, నిశాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రతి పండుగను ఐక్యత తో జరుపుకుందం

### హిందూ ఉత్సవ సమితి సభ్యులు





మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 13,(విజన్ ఆంధ్ర) హిందూ పండుగలకు మరింత శోభ వచ్చేల ఐక్యత తో కలిసి జరుపుకుందామని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు వైద్యులు చుంచు రాజ్ కిరణ్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్ కాన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో అన్ని వినాయక మండపాల నిర్వాహకులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాడం అభినందనీయమన్నారు. హిందువుగా కనబడాలంటే ప్రతి ఒక్కరూ నుదుట సింధూరం ధరించాలన్నారు. వినాయక నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుతంగా జరుపుకున్నామని తెలిపారు. ఐక్యత తో ఉంటే ఏదైనా సాధించవచ్చామని నిరూపించామన్నారు. ఈ ఏడాది నిర్వాహకులు ఎవ్వరూ కూడా మద్యం సేవించలేదన్నారు. సుమారు 3 వందల వినాయక విగ్రహాలను తెల్లవారుజామున వరకు నిమజ్జనం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.బహుమతి ప్రదానం అందరికీ ఉంటుందని,కాని కొన్ని మాత్రం వారి మండపాల అలంకరణ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. రాబోయే బతుకమ్మ పండుగ లో 9 రోజులు ఆయా వార్డుల్లో మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతారో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక అన్ని వినాయక గణేష్ మండలి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తు,శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ముఖ్యంగా నిమజ్జనం కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ణకంటి రవీందర్,గోనె శ్యామ్ సుందర్ రావు, జూపాక సుధీర్,బోయిని హరికృష్ణ, కృష్ణ,అంజని పుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, పూదరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మెజారిటీ విజయంతో ఎంపీ-ఎమ్మెల్యే కాలనీ అధ్యక్షుడైన హనుమంత్ రెడ్డి

**-అభినందనలు తెలిపిన సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (విజన్ ఆంధ్ర)బీ ఎంపీ-ఎమ్మెల్యే కాలనీ అధ్యక్షుడిగా మెజారిటీ ఓట్లతో విజయం సాధించిన కాంగ్రెస్ నాయకుడు కొలన్ హనుమంత్ రెడ్డి ని, సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బట్టా పాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ , ఎండీ జకీర్ తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. విజయం సాధించిన హనుమంత్ రెడ్డి ని శుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీని బలపరిచే దిశగా అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సంకల్పించారు.

# మేడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహం మాయం..!





బోడుప్పల్,సెప్టెంబర్ 13(విజన్ ఆంధ్ర) : మేడిపల్లి ప్రజల గుండెల్లో గౌరవస్థానం సంపాదించుకున్న తెలంగాణ తల్లి విగ్రహం ఆకస్మికంగా మాయం కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ విగ్రహం మాయం వెనుక ఎన్నో అనుమానాలు, అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహం మేడిపల్లిలో కనిపించకపోవడం ప్రజల్లో అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

**విగ్రహం మాయం వెనుక ఎవరి హస్తం..?**

**ఎవరి ఆదేశాలపై విగ్రహం తొలగించబడింది..?**

విగ్రహం ఎక్కడికి మాయం అయ్యింది..?

కొన్ని సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసిన ఈ విగ్రహం అకస్మాత్తుగా అక్కడ కనిపించకపోవడంతో చర్చనీయాంశమైంది. అధికారులు లేదా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం మరింత సందేహాలకు కారణమవుతోంది.

కుట్రదారులు ఎవరు..?

స్థానిక రాజకీయ బలగాల మధ్య విభేదాలేనా..?ఎవరి ఆదేశాలపై విగ్రహం తొలగించబడింది..?

ప్రజల్లో చైతన్యాన్ని రగల్చే ఈ విగ్రహం ఉనికితో ఎవరికి అసౌకర్యం కలిగింది..?మున్సిపల్ అధికారులా? లేక రాజకీయ ఒత్తిడి వల్లనా..?

ప్రజల ఆగ్రహం...

పల్లె పల్లెలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి గౌరవిస్తుంటే, మేడిపల్లిలో విగ్రహం మాయం కావడం ఆగ్రహానికి గురిచేస్తోంది. "మన ఆత్మగౌరవానికి ప్రతీకను ఇలా తొలగించడమేంటి?" అంటూ యువత, సంఘాలు ప్రశ్నిస్తున్నారు.

# కల్వకుర్తిలో రెండవ శనివారం స్కూల్ నడిపిస్తున్న బచ్పన్ స్కూల్

**PDSU విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన**

**స్కూళ్లపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**




కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), సెప్టెంబర్ 13 :ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రెండవ శనివారం రోజు కూడా స్కూల్ నడిపిన కారణంగా కల్వకుర్తి బచ్పన్ స్కూల్‌ను %ాణాఖ% విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బంద్ చేయించడం జరిగింది.

విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ %-% ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెండవ శనివారం సెలవు దినం అయినప్పటికీ, కల్వకుర్తిలో కొన్ని ప్రైవేట్ స్కూళ్లు తరగతులు నిర్వహిస్తున్నాయని విమర్శించారు. ఈ విషయంలో కల్వకుర్తి ఎంఈఓ స్పందించి సెలవు దినాల్లో స్కూళ్లు నడిపిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.